www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక

ఆదివారం 5 జనవరి 2025
సంపుటి :06 సంచిక : 218 , పేజీలు : 12 వెల:రూ.5/-

TELANGANA, ANDHRA PRADESH




## స్వర్ణ విమాన గోపుర మహా కుంభాభిషేకం కు రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఆహ్వానం

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 4:** యాదగిరిగుట్ట శ్రీ శ్రీ సుదర్శన లక్ష్మీనరసింహా స్వామి వారి దివ్య స్వర్ణ విమాన గోపుర మహా కుంభాభిషేక మహోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆలయ ధర్మ కర్తల మండలి ఆహ్వానించారు.

ఫిబ్రవరి 19 నుంచి 23 వరకు యాదగిరిగుట్టలో దివ్య విమాన స్వర్ణ గోపుర మహా కుంభాభిషేక కార్యక్రమం జరగనుంది. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో పాటు ఆ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ తో పాటు యాదగిరిగుట్ట ఆలయ ఈవో, అర్చకులు సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఈ మేరకు ఆహ్వానాన్ని అందజేశారు.




**కీ॥శే॥ బక్క శంకరయ్య గౌడ్**
మరణం:04-01-2025
గ్రామం: పలివెల, మండలం: మునుగోడు, జిల్లా: నల్లగొండ



### సమాచార వ్యవస్థను బలోపేతం చేయడంలో

## డీసీపీడబ్ల్యూ పనితీరు భేష్...

- పోలీసులకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లో ప్రత్యేక శిక్షణ అనివార్యం
- బెంగళూరులో కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు
- కర్నాటకలోని డీసీపీడబ్ల్యూ సెంటర్ లో కొత్త హాస్టల్ బ్లాకు నిర్మాణానికి శంకుస్థాపన



**బెంగళూరు వెలుతురు జనవరి 04:** సమాచార వ్యవస్థను బలోపేతం చేయడంలో డైరెక్టరేట్ ఆఫ్ కోఆర్డినేషన్ పోలీస్ వైర్ లెస్ (DCPW) విభాగం

2 లో..



# వ్యవసాయ భూములకే రైతుభరోసా

- 2వేలు పెంచుతూ...ఎకరాకు 12 వేలు ఇవ్వాలని నిర్ణయం
- భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు కూడా సాయం
- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సాయం
- వ్యవసాయేతర భూములకు భరోసా లేదని స్పష్టీకరణ
- జనవరి 26 నుంచి పథకాల అమలుకు నిర్ణయం
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన సిఎం రేవంత్




**హైదరాబాద్,జనవరి4( వెలుతురు):** తెలంగాణలో జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం' అమలు కానుంది. రైతు భరోసా కింది వ్యవసాయ భూములు ఎకరాకు ఏటా 12వేలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో వ్యవసాయేతర భూములను మినహా యించారు. రాళ్లు,రప్పలు, కొండలు, రోడ్లో పోయిన భూములు, క్రషర్లు నిర్వహిస్తున్న భూములు, ప్రభుత్వం సేకరించిన భూములు ఉన్నాయి. కేబినేట్ సమావేశంలో తీసుకున్న ఈ కీలక నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటించారు. గత ప్రభుత్వ నిర్ణయాలు సమీక్షించుకుంటే పోతే కెసిఆర్ కుటుంబం వెయ్యేళ్లు జైలులో మగ్గాల్సి ఉంటుందని అన్నారు. అందువల్ల గతంలో జరిగిన తప్పిదాల జోలికి పోకుండా ఇప్పుడు స్పష్టమైన విధానంతో

2 లో..

## క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది

### - మంత్రి రాజనర్సింహ




( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 4:**

2 లో..

### జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలపై

## గ్రామగ్రామాన అవగాహన కల్పించాలి

- స్కూల్ లలో ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ లు ఏర్పాటు చేయాలి
- రోడ్డు భద్రత పై విద్యార్థులతో ర్యాలీలు , ముగ్గుల పోటీలు నిర్వహించాలి
- జిల్లాల్లో ప్రమాదాలు జరిగే ప్రాంతాలు ( బ్లాక్ స్పాట్స్) ను గుర్తించాలి
- ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో సైన్ బర్డులు పెట్టాలి
- జిల్లా ,మండల కేంద్రాల్లో భారీ ర్యాలీలు చేపట్టాలి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 4:** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు లో భాగంగా తెలంగాణ లో గ్రామగ్రామాన రహదారి భద్రత పై అవగాహన కల్పించాలని సూచించారు. నిన్నటి నుండి ప్రారంభమైన రహదారి భద్రతా మాసోత్సవాలు జనవరి 31 వరకు జరగనుండడంతో జిల్లాల్లో చేసే కార్యక్రమాలు వివిధ డిపార్ట్మెంట్ ల సమన్వయంతో సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్ లతో విడియో కన్ఫరెన్స్ నిర్వహించారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ అధికారులు

2 లో..



## శ్రీ కృష్ణ కాలచక్ర యంత్ర లక్ష దీపోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 04:** ఆదిలాబాద్ పట్టణంలోని డైట్ మైదానంలో 85వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం భక్తి శ్రద్ధల నడుమ కొనసాగుతోంది. యాగ

2 లో..

## సినిమా టిక్కట్ ధరలు పెంచక తప్పదు

- సినిమా పరిశ్రమ ఖర్చులు పెరుగుతున్నాయి
- పెంచడం వల్ల జిఎస్టీతో ప్రభుత్వానికి ఆదాయం
- సినిమారంగానికి రాజకీయం పులమడం సరికాదు
- సమస్యలపై చర్చకు హీరోలు రావాల్సిన పనిలేదు
- గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో డిప్యూటీ సిఎం పవన్



**రాజమహేంద్రవరం,జనవరి4( వెలుతురు):** సినిమా టికెట్ ధరలను ప్రభుత్వం ఊరికే పెంచడం లేదని.. దాని వల్ల జీఎస్టీ రూపంలో ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అలాగే సినిమా రంగానికి రాజకీయరంగు పులమవద్దని కోరారు. రామ్‌చరణ్ కథానాయకుడిగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ 'గేమ్ ఛేంజర్' విడుదల సందర్భంగా రాజమహేంద్రవరంలో 'మెగాపవర్ ఈవెంట్'ను చిత్ర బృందం నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పవన్‌కల్యాణ్ పలు అంశాలపై మాట్లాడారు. ముఖ్యంగా టికెట్ ధరల పెంపు విషయంలో నెగెటివ్ ప్రచారం జరుగుతోందని అన్నారు. 'టికెట్ ధరల పెంపు అనేది డిమాండ్ అండ్ సప్లయ్ ఆధారంగా ఉంటుంది. దర్శకుడు శంకర్ తీసిన 'జెంటిల్‌మెన్' మూవీని అప్పట్లో నేను బ్లాక్‌లో టికెట్ కొని చూశాను. అలా టికెట్ కొనడం వల్ల ఆ డబ్బు వేరేవాళ్లకు వెళ్తుంది. ప్రభుత్వం టికెట్ ధరలు పెంచడం వల్ల జీఎస్టీ రూపంలో ఆదాయం వస్తుంది.

2 లో..

## ఓషన్ ఎకానమీ ఓ పెద్ద ఆర్థిక అవకాశ

- నేవీ విన్యాసాల కార్యక్రమంలో చంద్రబాబు



**విశాఖపట్నం,జనవరి4( వెలుతురు):** ఓషన్ ఎకానమీ ఓ పెద్ద ఆర్థిక అవకాశమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విశాఖ సాగరతీరంలో నిర్వహించిన నేవీ డే ఉత్సవాల్లో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తూర్పు నావికాదళం విశాఖలో ఉండటం అదృష్టంగా భావించాలన్నారు. విశాఖ ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక రాజధాని అన్న సీఎం.. నాలెడ్జ్ హబ్, టూరిజం హబ్‌గా వర్థిల్లనుందని చెప్పారు.

2 లో..



## సీఎం అంటే ఇప్పుడు కటింగ్ మాస్టర్

- సిరిసిల్లలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2 లో..

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 4:** పర్రె మేడిగడ్డకు పడలే.. రేవంత్ పుర్రెకు పడ్డది,మేడిగడ్డ బ్యారేజ్ విషయంలో కాంగ్రెస్సే ఏదో దొంగచాటుగా చేస్తోందనేది నా అనుమానం అని కేటీఆర్ అన్నారు, ఈ ఏడాది స్థానిక సంస్థల ఎన్నికల సంవత్సరం కాబోతోంది, కాబట్టి ప్రేక్షకపాత్రకు పరిమితం కాకండి. కేసులైనా భయపడకండి. చిట్టినాయుడు ఏం పీకలేదు అంటూ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు,చిల్లర మల్లర రాతలు రాయించేవారిని వదిలిపెట్టమన్నారు,బాక్సింగ్ లో కిందపడ్డా నిలబడి కొట్లాడేటోడే వీరుడు కాంగ్రెస్ 8, బీజేపీ 8 ఎంపీలైన్రు కానీ వచ్చింది మాత్రం గుండు



## క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది



గచ్చి బౌలి స్టేడియంలో 11వ తెలంగాణ స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ పోటీలను ప్రారంభించిన ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు క్రీడాకారులను ప్రోత్సహిస్తూ అథ్లెటిక్ పోటీలను నిర్వహిస్తున్న నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్‌కు (NMAA) అభినందనలు, ఇక్కడ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులందరికీ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి రాజనర్సింహ క్రీడాకారులు తమ ప్రతిభను నిరూపించుకోవడానికి, తోటి క్రీడాకారుల నుంచి కొత్త టెక్నిక్స్ నేర్చుకోవడానికి ఇలాంటి ఈవెంట్స్ ఎంతగానోఉపయోగపడుతాయన్నారు,క్రీడలంటే గెలుపు, ఓటముల కోసమే కాదు. శారీరక, మానసిక ఉల్లాసం, ఆరోగ్యంతో ముడిపడి ఉన్న అంశం.చదువుల్లో రాణించాలంటే ఎంత శ్రద్ధ అవసరమో, అంతకంటే ఎక్కువ శ్రద్ధ, ఫోకస్, క్రమశిక్షణ క్రీడల్లో రాణించడానికి అవసరం.ఒకప్పుడు క్రీడలకు, చదువుకు సమప్రాధాన్యత ఉండేది. ఇప్పుడు చదువులు, కెరీర్ అంటూ పిల్లలను ఆటలవైపు వెళ్లినవ్వడం లేదు. ఈ పద్ధతి మంచిది కాదు.ఇప్పుడున్న ఆధునిక జీవన విధానంలో, ఇంతకుముందు కంటే ఎక్కువగా ఇప్పుడే క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉన్నది. ఆటలు ఆడే పిల్లల్లో పోటీతత్వం, గెలుపోటములను తట్టుకునే శక్తి ఉంటాయి. శారీరకంగా, మానసికండగా దృఢంగా ఉంటారు. ఇప్పుడున్న కాంపిటీటివ్, సెడెంటరీ లైఫ్ స్టైల్‌లో ఫిజికల్ యాక్టివిటీ పూర్తిగా తగ్గిపోయి, జనాలు బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక జబ్బులు(లైఫ్ స్టైల్ డిసీజెస్) బారిన పడుతున్నారు. రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది బీపీ, షుగర్ పేషెంట్లు ఉన్నారు. ఈ సంఖ్య ఇంకా పెరుగుతూనే ఉంది. ప్రజలు ఆరోగ్యంగా ఉన్న సమాజమే, అన్ని రంగాల్లోనూ పురోగతి సాధిస్తుంది. ఆరోగ్యవంతమైన సమాజం కోసం పిల్లలు, పెద్ద వాళ్లందరినీ ఆటలు, ఫిజికల్ యాక్టివిటీస్‌లో పాల్గొనేలా ప్రోత్సహించడం ప్రోత్సహించడం చాలా అవసరం.సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని మా ప్రభుత్వం ముందు చూపుతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించిందన్నారు, ఈ యూనివర్సిటీ క్రీడాకారులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంతో పాటు, ట్రైనింగ్ అందిస్తుంది. క్రీడల వైపు పిల్లలను, యువతను ఎంకరేజ్ చేసేలా ఉంటుందని మంత్రి రాజనర్సింహ తెలిపారు, తల్లిదండ్రులు తమ పిల్లల ఇష్టాలను గ్రహించి, ఆటలు, ఇతర సాంస్కృతిక అంశాల్లో రాణించేందుకు అవసరమైన తోడ్పాటును అందించాలన్నారు, చాంపియన్‌షిప్‌లో పిల్లలతో పాటు, పెద్ద వయసు వారు కూడా పాల్గొంటుండడం ఆనందంగా ఉంది. అందరికీ ఆరోగ్యం, ఆటలు అవసరం. ఆటల ద్వారా ఆరోగ్యం అన్న నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఆటలు, ఆరోగ్యం ప్రాధాన్యతను వివరించాలి.ఈ చాంపియన్‌షిప్‌లో పాల్గొంటున్న అందరికీ ఆల్ ది బెస్ట్, ఇక్కడ విజేతలుగా నిలిచి, కేరళలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరుకుంటున్నాను.జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాణించేందుకు క్రీడాకారులకు అవసరమైన సహకారాన్ని ప్రభుత్వం ద్వారా అందిస్తామని మంత్రి రాజనర్సింహ తెలిపారు

## శ్రీ కృష్ణ కాలచక్ర యంత్ర లక్ష దీపోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

క్రతువులో భాగంగా శనివారం రాత్రి నిర్వహించిన శ్రీ కృష్ణ కాలచక్ర యంత్ర లక్ష దీపోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహాయాగానికి తనవంతుగా రూ.15 లక్షల విరాళాన్ని ఎమ్మెల్యే ప్రకటించారు. లోక కల్యానార్థం చేపడుతున్న మహాయాగంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం అభినందనీయమని అన్నారు

## సినిమా టిక్కట్ ధరలు పెంచక తప్పదు

నా సినిమాలకు టికెట్ ధరలు పెంచలేదు. గత ప్రభుత్వం 'భీమ్లానాయక్' టికెట్ ధరలు పెంచకపోగా, తగ్గించింది. కూటమి ప్రభుత్వానికి సినీ నటులు అందరూ మద్దతు తెలపలేదు. అయినా కూడా మేము ఎవరికీ వ్యతిరేకం కాదు. సినీ పరిశ్రమకు రాజకీయ రంగు పులమడం కూటమి ప్రభుత్వానికి ఇష్టం లేదని డిప్యూటీ సిఎం అన్నారు. 'టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్, మాలీవుడ్ అని కాదు. భారతీయ చిత్ర పరిశ్రమ అనేదే మన నినాదం కావాలన్నారు. హాలీవుడ్ పద్ధతులు పాటించకపోయినా 'వుడ్' మాత్రం తీసుకున్నాం. మన జాతి ప్రాముఖ్యతను సినిమాల ద్వారా ప్రపంచానికి చూపించాలి. చిత్ర పరిశ్రమలో క్రమశిక్షణ రావాలి. తెలుగు చలన చిత్ర పరిశ్రమ గురించి మాట్లాడాలంటే సినిమాలు తీసే వాళ్లే మాట్లాడాలి. సినిమాలు తీసే వాళ్లతోనే మేం మాట్లాడుతాం. సినిమా టికెట్ ధరల విషయంలో హీరోలతో పనేంటి నిర్మాతలు రావాలి. లేదా ట్రేడ్ యూనియన్ బాడీలు రావాలి. హీరోలు వచ్చి నమస్కారాలు పెట్టాలనేంత కిందిస్థాయి వ్యక్తులం కాదు. ఎన్టీఆర్ పాటించిన ఔన్నత్యాన్ని మేం కొనసాగిస్తున్నాం. ఆయన రాజకీయాలతో సంబంధం లేకుండా తోటి నటులను గౌరవించేవారు. సినీ పరిశ్రమపై మా కూటమి ప్రభుత్వానికి గౌరవం ఉంది. సీఎం చంద్రబాబు తెలుగు సినీ పరిశ్రమను ఎప్పుడూ ప్రోత్సహిస్తూనే ఉన్నారు. నిజ జీవితంలో జరగని సంఘటనలు సినిమా ప్రపంచంలో స్ఫూర్తినిస్తాయి. సినిమా మంచి, చెడు రెండింటినీ చూపిస్తుంది. ఏది తీసుకోవాలో ప్రేక్షకుల ఇష్టం. కేవలం డబ్బులు సంపాదించడం కాదు.. విలువలు నేర్పించాలి. తెలుగు చలన చిత్ర పరిశ్రమ సమాజాన్ని ఆలోచింపజేసే బాధ్యతతో సినిమాలు తీయాలని సూచించారు. 'ఆంధ్రప్రదేశ్‌లో బలమైన యువత ఉంది. తెలంగాణ ఫిల్మ్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ అయిన దిల్‌రాజుగారికి ఈ సందర్భంగా ఒక సూచన చేస్తున్నా. ఆంధ్రప్రదేశ్‌ను చిన్నచూపు చూడకండి. తెలుగు చిత్ర పరిశ్రమ అటు తెలంగాణ, ఇటు ఆంధ్రప్రదేశ్‌లో అద్భుతంగా ఉండాలి. ఇక్కడ యువతలో ఉన్న శక్తిని వినియోగించుకోండి. రాష్ట్రంలో పలు చోట్ల స్టంట్ స్కూల్స్ పెట్టండి. సినీ పరిశ్రమలో ఉన్న నిపుణులతో యువతలో నైపుణ్యాభివృద్ధిని పెంచండి. దర్శకులు రాజమౌళి, త్రివిక్రమ్‌లాంటి వ్యక్తులను తీసుకొచ్చి స్క్రిప్ట్, స్క్రీన్‌ప్లే తదితర విషయాలపై క్లాస్‌లు తీసుకోమని చెప్పండి. కీరవాణి, తమన్‌లాంటి వాళ్ల ద్వారా సంగీతంపై అవగాహన పెంచండి. స్టూడియోలు పెట్టండి. 24 క్రాఫ్ట్‌లకు సంబంధించిన విషయాలు నేర్పండి. ప్రొడక్షన్ డిజైన్‌కు సంబంధించిన స్కూల్స్ పెట్టండి. నేను టీవీని కూడా ఎప్పుడూ చిన్న చూపులేదు. ఏపీలో పర్యాటకాభివృద్ధికి సహకారం అందించండి' అని పవన్ కల్యాణ్ అన్నారు. ఇందులో భాగంగా తాను ఎంత పెద్ద స్టార్ హీరో అయినా, పొలిటీషియన్ అయినా ఎక్కడినుంచి వచ్చాననే మూలాలు ఎప్పటికీ మర్చిపోనని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు సినీ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఓషన్ ఎకానమీ ఓ పెద్ద ఆర్థిక అవకాశ

ప్రధాని మోదీ త్వరలోనే రైల్వే జోన్‌కు శంకుస్థాపన చేస్తారని, త్వరలోనే మెట్రో రైలు కూడా రాబోతోందని తెలిపారు. అద్భుత విన్యాసాలు చేసిన నావికాదళ సిబ్బందికి అభినందనలు తెలిపారు. హుద్ హుద్ తుపాను సమయంలో నేవీ సాయం మరువలేనిదని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ఒక్కసారిగా సముద్రతీరంలో యుద్ధ ట్యాంకులు ప్రత్యక్షమయ్యాయి.. అటు గాల్లో చూస్తే రివ్వున దూసుకెళ్తున్న ÷టైర్ జెట్స్. నీటి అడుగు నుంచి దూసుకొస్తున్న జలాంతర్గాములు. ఇదంతా జరిగింది మరెక్కడో కాదు.. మన విశాఖపట్నంలోనే. నేవీ డే ఉత్సవాల్లో భాగంగా ఇదంతా చోటుచేసుకుంది. నేవీ డే సందర్భంగా విన్యాసాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలకుముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన సతీమణి భువనేశ్వరి, మనవడు దేవాన్ష్ కూడా హాజరు అయ్యారు. పాకిస్థాన్‌పై విజయానికి గుర్తుగా నేవీ నిర్వహిస్తున్న ఉత్సవాల్లో చంద్రబాబు పాల్గొన్నారు. ప్రతి ఏడాది ఆనవాయితీ ప్రకారం జనవరి 4వ తేదీన ఈ వేడుకలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ ఈవెంట్‌కు అటెండ్ అయిన ముఖ్యమంత్రి.. నేవీ సెయిలర్ల విన్యాసాలను ఎంజాయ్ చేస్తూ కనిపించారు. ఉగ్రవాదులను తుదముట్టించడం, ప్రత్యర్థి దాడులను తిప్పికొట్టడం, భూమి.. నీరుతో పాటు గాల్లో అటాక్స్‌ను తట్టుకునే తీరు.. ఇలా ఈ వేడుకల్లో నేవీ సెయిలర్లు, పైలట్లు అనేక విన్యాసాలు చేశారు. వీటిని శ్రద్ధగా, ఆసక్తిగా తిలకిస్తూ చంద్రబాబు కనిపించారు.

# వ్యవసాయ భూములకే రైతుభరోసా

(మొదటి పేజీ తరువాయి..)
ముందుకు వెళుతున్నామని కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మంత్రి వర్గ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వివరించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26నుంచి దీనిని అమలు చేస్తామని, అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. 'తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి నూతన సంవత్సరంలో మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా ఇస్తాం. ప్రతి ఎకరాకు ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ పథకానికి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' అని నామకరణం చేశాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేస్తాం' అని సీఎం ప్రకటించారు. రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా పథకం వర్తింప జేస్తామని స్పష్టం చేశారు. ఇందులో అనుమానాలకు తావులేదన్నారు. ఇదే సందర్భంలో సాగు చేయని భూములకు రైతు భరోసా ఇవ్వమని కూడా స్పష్టం చేశారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం అమలు చేస్తామని ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో శనివాతెలంగాణ కేబినెట్ భేటీ అయ్యింది. ఈ సమావేశంలో రైతు భరోసా విధివిధానాలకు సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ ఇచ్చిన నివేదికపై మంత్రి మండలి సుధీర్ఘ చర్చించింది. దీనితో పాటు పలు కీలక నిర్ణయాలకు మంత్ర మండలి ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికి ఏటా రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. భూమి లేకున్న రైతు భరోసా ఇస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారు. భూమిలేని కుటుంబాలకు ఏడాదికి రూ.12వేలు ఇస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట భూమిలేని కుటుంబాలకు సాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు. కొత్త రేషన్ కార్డులు అందజేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రూ. 10 వేల నుంచి రూ. 12 వేలకు రైతు భరోసా పెంచి ఇస్తున్నట్లు తెలిపారు. జనవరి 26 నుంచి కొత్త పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. వ్యవసాయ యోగ్యం కాని భూములకు రైతు భరోసా ఇవ్వమని తేల్చిచెప్పారు. గుట్టలు, రోడ్లు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా ఇవ్వమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్‌కార్డులు, సమగ్ర కులగణనపై భేటీలో చర్చించారు. భూమిలేని పేదలకు భృతి, సన్నబియ్యం పంపిణీపై చర్చించారు. టూరిజం, క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ, సాగునీటి సంఘాల పునరుద్ధరణపై చర్చించారు. ఫిబ్రవరి నుంచి సన్నబియ్యానికి కేబినెట్ ఆమోదించింది. టూరిజం పాలసీకి తెలంగాణ కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆంక్షలు లేని రైతు భరోసాకు ఆమోదం తెలిపింది. సంక్రాంతి కానుకగా రైతు భరోసా అమలు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. పంచాయతీరాజ్‌లో 508 కారుణ్య నియామకాలు చేపడుతున్నట్లు తెలిపింది. కొత్త గ్రామ పంచాయతీలకు కేబినెట్ ఆమోదించింది.

# సమాచార వ్యవస్థను బలోపేతం చేయడంలో డీసీపీడబ్ల్యూ పనితీరు భేష్...

(మొదటి పేజీ తరువాయి..)
అందిస్తున్న సేవలు అభినందనీయమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఇకపై ప్రాంతీయ పోలీస్ వైర్ లెస్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్ లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) మెషిన్ లెర్నింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, బ్లాక్ చెయిన్, సైబర్ సెక్యూరిటీ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను అందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. శనివారం రోజున కర్నాటకలోని బెంగళూరు విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ డైరెక్టరేట్ ఆఫ్ కోఆర్డినేషన్ పోలీస్ వైర్ లెస్ (DCPW) సెంటర్ లోని ప్రాంతీయ పోలీస్ వైర్‌లెస్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (RPWTI) కొత్త హాస్టల్ బ్లాక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పోలీసు ఉన్నతాధికారులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంజయ్ తోపాటు దక్షిణ బెంగళూరు ఎంపీ తేజస్వీ సూర్య, డీసీపీఎం అదనపు





డైరెక్టర్ ఆర్కే వర్మ తోపాటు హోంశాఖ ఉన్నాధికారులు, కేంద్ర భద్రతా దళాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ... "బెంగళూరులోని సమన్వయ డైరెక్టరేట్ పోలీస్ వైర్ లెస్ (DCPW), గృహ మంత్రిత్వ శాఖకు చెందిన Regional Police Wireless Training Institute (RPWTI) యొక్క కొత్త విద్యార్థి హాస్టల్ బ్లాక్ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉంది. 1964లో నెలకొల్పిన డైరెక్టరేట్ ఆఫ్ కోఆర్డినేషన్ పోలీస్ వైర్ లెస్ విభాగం హోంశాఖలో ముఖ్యమైనది. దేశవ్యాప్తంగా పోలీస్ టెలికమ్యూనికేషన్ రంగంలో అగ్రగామిగా ఉంది. పోలీస్, ఇతర భద్రతా, విపత్తు నియంత్రణ సంస్థల మధ్య నోడల్ ఏజెన్సీగా ఈ విభాగం సమర్థవంతంగా సేవలందిస్తోంది. లా అండ్ ఆర్డర్ సంబంధిత అత్యవసర సందేశాలను ఢిల్లీతోపాటు 33 రాష్ట్రాల రాజధానుల మధ్య అంత:రాష్ట్ర పోలీస్ వైర్ లెస్ కేంద్రాల సహాయంతో 24 గంటలూ పంపుతూ పోలీస్ కమ్యూనికేషన్ వ్యవస్థను సక్రమంగా, సమన్వయంతో ఆధునిక పద్ధతుల్లో నిర్వహిస్తుండటం అభినందనీయం" అని తెలిపారు. మన దేశంలో సమయానుగుణంగా కమ్యూనికేషన్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ఎంతో అవసరమని కేంద్ర మంత్రి అభిప్రాయపడ్డారు. దేశ భద్రతా కారణాల నిమిత్తం మారుతున్న కమ్యూనికేషన్ పరిస్థితులకు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞాన సమన్వయానికి, భవిష్యత్తు సవాళ్లకు తగిన విధంగా అనుకూలమైన, విశ్వసనీయమైన, అత్యాధునిక కమ్యూనికేషన్ వ్యవస్థ ను కలిగి ఉండడం ప్రధానమని చెప్పారు. విజ్ఞానం, సాంకేతికత రంగం అభివృద్ధి చెందుతున్న కొద్దీ కొత్త సాంకేతిక ఎ రి జ ా ్ఞ న ా ని ్ల అందిపుచ్చుకునేందుకు కేంద్ర భద్రతా బలగాలకు, పోలీసు బలగాలకు ప్రత్యేకంగా శిక్షణ అందించడం కూడా అవసరమని చెప్పారు.. గతంలో, కేంద్ర,రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని వివిధ ర్యాంకుల పోలీసు దూర సంచార సిబ్బందికి శిక్షణ అందించేందుకు న్యూ ఢిల్లీలోని సెంట్రల్ పోలీస్ రేడియో ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్ (CPRTI)లో మాత్రమే సౌకర్యాలుండేవన్నారు.. ప్రస్తుతం చండీగఢ్, బెంగళూరు, గాంధీనగర్, కొల్‌కతా ప్రాంతాల్లో ప్రాంతీయ పోలీసు రేడియో శిక్షణా సంస్థలను (RPWTI) స్థాపించగలిగామన్నారు. ఈ క్రమంలో కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గోవా, పుదుచ్చేరి, లక్షద్వీప్ లలో పని చేసే వివిధ ర్యాంకుల పోలీసు సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తుండటం సంతోషంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో శిక్షణకు వచ్చే వారికి ఉత్తమ సౌకర్యాలు అందించేందుకు ఈ కొత్త హాస్టల్ బ్లాక్ ను నిర్మిస్తుండటం అభినందనీయమన్నారు. అయితే RPWTI "పోలీసు కమ్యూనికేషన్స్" లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, ఇంటర్నెంట్ ఆఫ్ థింగ్స్, బ్లాక్‌చెయిన్, సైబర్ సెక్యూరిటీ వంటి అంశాలలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను అందించాలని సూచించారు. పిపిడిఆర్ సిబ్బందికి ప్రాముఖ్యతనిచ్చి, వారి టెక్నికల్ నైపుణ్యాలను పెంచేందుకు, వ్యక్తిత్వ నిర్మాణాన్ని వృద్ధి చేసేందుకు ప్రముఖ సంస్థల సహకారంతో ఈ కార్యక్రమాలను నిర్వహించే అవకాశాలను అన్వేషించాలని కేంద్ర మంత్రి కోరారు. అదేవిధంగా, DCPW శిక్షణా సంస్థలు సివిల్ సర్వీస్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్లకు జాతీయ ప్రమాణాలను చేరుకునేందుకు ప్రయత్నించడంతోపాటు త్వరలోనే ఉత్తమ, అత్యుత్తమ, అద్భుతమైన ప్రమాణాలు కలిగిన సర్టిఫికెట్ పొందేలా కృషి చేయాలని సూచించారు.

# జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలపై గ్రామగ్రామాన అవగాహన కల్పించాలి

(మొదటి పేజీ తరువాయి..)
,ఆర్టీసీ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.తెలంగాణ లో ప్రతి రోజూ రోడ్డు ప్రమాదాల్లో 20 మంది మరణిస్తున్నారని దానిని పూర్తిగా తగ్గించడానికి అందరూ కలిసి పని చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు ప్రధానంగా అధిక వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ విశ్రాంతి లేకుండా డ్రైవింగ్ నడపడం లాంటి కారణాలవల్ల 80 శాతం ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ట్రాఫిక్ నిబంధనల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నాం. రోడ్డు నిబంధన ఉల్లంఘించిన వారిపై లైసెన్సులు రద్దు చేస్తున్నాం. అలాగే చేస్తే జైలు శిక్ష విధించబడుతుందనీ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.7 వ తేది రోడ్డు భద్రత పై జాతీయ మాసోత్సవాల్లో భాగంగా కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కారీ సమావేశంలో చర్చిస్తామన్నారు. రహదారి భద్రతా పై జిల్లా స్థాయిలో నిర్వహించాల్సిన కార్యక్రమాల పై దిశా నిర్దేశం చేశారు.జిల్లాల్లో అవగాహన సదస్సులు , సెమినార్లు , వర్క్ షాప్ లు నిర్వహించాలి ,పాఠశాల లు ,కాలేజీలు ,గురుకుల విద్యా సంస్థలు ,వృత్తి శిక్షణ సంస్థల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారి భద్రతా నిబంధనల పై ప్రచార రథాలు,పోస్టర్ క్యాంపెయిన్



లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదాలు నివారించడానికి ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన కల్పించడం, ప్రమాద ప్రదేశాలను గుర్తించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం ,ముఖ్య రహదారుల్లో రహదారి నిబంధనల పర్యవేక్షణ చేయాలి,అతివేగం,మద్యం సేవించి వాహనాలు నడపడం , మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్న వారిపై ఎన్ఫోర్స్మెంట్ తనిఖీలు, హెల్మెట్ , సీట్ బెల్ట్ ల వినియోగం కఠిన నియమాలు అమలు చేయడం చేయాలన్నారు.రవాణా శాఖ,ఆర్ అండ్ బి శాఖ , పోలీస్ శాఖ, పాఠశాల విద్యా శాఖ,నేషనల్ హైవేస్ అథారిటీ, ఇతర సంబంధిత శాఖలతోజిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశాలు ఏర్పాటు చేయాలి. జిల్లాలో మంత్రులు ,ఎమ్మెల్యేలు, ఎంపీలు స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రముఖ వ్యక్తులను రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగస్వామ్యం చేయాలి, స్థానిక ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. పాఠశాల విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన , రహదారి భద్రతా పై క్విజ్ పోటీలు నిర్వహించాలి పాఠశాల విద్యార్థుల చేత జిల్లా ,మండల కేంద్రాల్లో భారీ ర్యాలీ , హెల్మెట్ ధరించిన వాహనదారుల తో బైక్ ర్యాలీలు తీయాలి. విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో ట్రాఫిక్ చిల్డ్రన్ అవగాహన పార్క్ ఏర్పాటు చేసేలా చూడాలి ఇందుకు సంబంధిత జిల్లా కలెక్టర్,జిల్లా విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకోవాలి. బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు ట్రాఫిక్ కూడళ్ళ వద్ద అవగాహన బోర్డ్ లు , ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయాలి డ్రైవర్లకు హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేయాలి. టోల్ గేట్ల వద్ద వాహనదారులు సీట్ బెల్ట్ ధరించడం రోడ్ సేఫ్టీపై అవగాహన కల్పించాలి.సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్,జిల్లా కలెక్టర్లు ,సీపీ లు , ఎస్పీ లు,రవాణా శాఖ అధికారులు, ఆర్టీసీ అధికారులు, డీఈవో లు ,పంచాయతీ రాజ్ అధికారులు ,బీసీ సంక్షేమ శాఖ అధికారులు , మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు

## సీఎం అంటే ఇప్పుడు కటింగ్ మాస్టర్

(మొదటి పేజీ తరువాయి..)
సున్నా అని ఎద్దేవా చేశారు, కేసీఆర్ ఒక రోజు దేశంలో చక్రం తిప్పే రోజు ముందుందని కేటీఆర్ పేర్కొన్నారు,కాంగ్రెస్ నాడు బీఆర్ఎస్ ప్రభుత్వానికి 369 కోట్ల రెవెన్యూ మిగులుతో అప్పజెప్పితే.. మనం దిగిపోయేనాడు రూ. 5 వేల 564 కోట్ల మిగులుతో కాంగ్రెస్ కు అప్పజెప్పామన్నారు,రెవెన్యూ మిగులు విషయంలో ముఖ్యమంత్రిదో మాట, ఉప ముఖ్యమంత్రిదో మాట అని కేటీఆర్ అన్నారు,పదేళ్లలో రూ. 4 లక్షల 17 వేల కోట్లు మనం అప్పు చేస్తే.. కాంగ్రెస్ ఒక ఏడాదిలో రూ. 1 లక్షా 37 వేల కోట్ల అప్పు చేసిందని కేటీఆర్ ఆరోపించారు,మేం చేసిన అప్పుల వల్ల జరిగిన అభివృద్ధి గురించి మేం చెప్తాం.మీరు చెప్పగలరా? అని కేటీఆర్ ప్రశ్నించారు,ఈ ప్రభుత్వం హైడ్రా పేరిట పేదల పొట్ట కొట్టడం తప్ప ఏం చేసింది? అని కేటీఆర్ అన్నారు, పైసలన్నీ ఢిల్లీకి పంపుతున్నారు. ఢిల్లీకి తెలంగాణా ఏటీఎం అయిపోయిందని కేటీఆర్ విమర్శించారు,కొడంగల్



భూములివ్వని కేసులో కూడా నన్ను ఇరికించే యత్నం చేశారు,ఆరు కేసుల్లో ఎలా ఇరికిద్దామా అనే ప్రయత్నం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అంటూ మండిపడ్డారు, వాళ్లు కేసుల గురించి ఆలోచిస్తుంటే.మనం రైతుల గురించి ఆలోచిద్దామన్నారు,త్వరలో పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభించి, బూత్ కమిటీ నుంచి రాష్ట్ర కమిటీలు వేసుకుందామనీ కేటీఆర్ చెప్పారు, రైతు భరోసాపై గ్రామాల్లో నాయకులంతా చర్చ పెట్టాలి కోటి ఆరు లక్షల మంది నుంచి దరఖాస్తులు తీసుకుని ఏం చేసినట్టు? మళ్ళీ ఈ రైతు ప్రమాణ పత్రాలెందుకు? అని కేటీఆర్ ప్రశ్నించారు, ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు,

# పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పై ఐ ఐ టి బృందం తో అధ్యయనం : సీఎం రేవంత్ రెడ్డి

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 4:**
పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కారణంగా తెలంగాణ రాష్ట్రంపై పడే ప్రభావాన్ని హైదరాబాద్ ఐఐటీకి చెందిన బృందంతో అధ్యయనం చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఐఐటీ బృందంతో సమన్వయం కోసం ప్రత్యేక అధికారిని నియమించి నెల రోజుల్లో సమగ్ర అధ్యయన నివేదిక తయారు చేయించాలని చెప్పారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన నీటి పారుదల శాఖపై సమావేశంలో పరిస్థితిని సమీక్షించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీటి పారుదల రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్‌లతో పాటు ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.పోలవరం నిర్మాణంతో భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయానికి ఏర్పడే ముప్పుపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.2022లో 27 లక్షల క్యూసెక్‌ల వరద నీరు వచ్చినప్పుడు భద్రాచలం ముంపునకు గురైనట్లు అధికారులు వివరించారు.ఈ విషయంలో రాష్ట్ర ప్రయోజనాల కోసం అవసరమైతే గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (GRMB)తో పాటు కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖకు లేఖలు రాయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.వరద జలాల ఆధారంగా బనకచర్ల నిర్మిస్తున్నట్టుగా ఏపీ ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందనీ, ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు వివరించినప్పుడు తక్షణం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలంగాణ అభ్యంతరాలను తెలియజేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.



# కూసుమంచి మండలం పలు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 4:**
పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలో విస్తృతంగా రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు, నూతన సంవత్సరం లో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు, రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని మంత్రి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

లోటు బడ్జెట్ లో ఉన్న ఇచ్చిన మాట నిలబెట్టుకుంటామన్నారు, ప్రజాపాలన లో రాష్ట్ర వ్యాప్తంగా80 లక్షల మంది ఇళ్ళకి దరఖాస్తు చేసుకున్నారని ఇప్పటికే 30 లక్షల మంది యాప్ ద్వారా సర్వే చేసామన్నారు,డబుల్ బెడ్ రూం ఇల్లు పూర్తయిన వాటిని ఇస్తూ మిగతావి కూడా పూర్తి చేస్తామని చెప్పారు,రైతులకు ఇచ్చిన హామీలను కానీ యువతకు ఇచ్చినవి అన్నింటినీ అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు,కేబినెట్ సమావేశం అనంతరం రైతులకు ప్రభుత్వం పక్షాన తీపి కబురు ఉంటుందని ఆయన తెలిపారు,మండల పర్యటనలో పలు శంకుస్థాపనలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, లబ్దిదారులకు చెక్కుల పంపిణి చేయడం జరిగింది



# రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పటిష్ట చర్యలు

## - మంత్రి పొన్నం ప్రభాకర్

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 4:**
రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు.శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రోడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా, మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని తెలిపారు. ఆర్ & బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రోడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. భారీ తుఫాన్లు, వరదలు, రోగాల వల్ల పోయే ప్రాణాల కంటే ప్రమాదంలో అధికంగా ప్రాణాలు కోల్పోతున్నామని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రోడ్డు భద్రతా ప్రమాణాలను విద్యార్థుల సిలబస్ లో కూడా పెట్టేలా చూస్తామని అన్నారు. రోడ్డు భద్రతనియమాలను పాటించని వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంత మందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగినమార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు అందించే ఆహార నాణ్యతను కలెక్టర్లు, ఉన్నత అధికారులు తనిఖీ చేయాలని, ఆహారం సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని, నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ, జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రోడ్డు ప్రమాదాలలో 75% డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్లపై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దీనిపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్.ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి సంగీత మాట్లాడుతూ జిల్లాలో 1050 బ్లాక్ లుగా గుర్తించడం జరిగిందని, తమరు ఆదేశించిన ప్రకారం సైన్ బోర్డ్స్ ఏర్పాటు, పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలపై అవగాహన కల్పించడంతోపాటు, రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ర్యాలీలు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలో కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని, రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్రాంతాల నుండి కమిటీల ద్వారా అందజేసిన నివేదికలు ఆధారంగా రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ డిసిపి శ్రీనివాస్, డిసిపి ట్రాఫిక్ మాదాపూర్, ట్రాన్స్పోర్ట్ అధికారి మున్నీ, రోడ్లు భవనాల శాఖ ఈఈ, జిల్లా విద్యాశాఖ అధికారి సుసింధర్ రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఏమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్

**హైదరాబాద్ వెలుతురు జనవరి 04:**
హిమాయత్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్, ఖైరతాబాద్ శాసనసభ్యులు గౌరవనీయులు దానం నాగేందర్ గారి చేతుల మీదగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేయించడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ లీడర్ జి. రామన్ గౌడ్ గారు, ఎతిరాజ్, అశోక్, మహేష్, జస్వాల్, ప్రసాద్, కృష్ణ, ప్రియా రాజ్, మన్సూర్, శివకుమార్, పూర్ణచందర్, జోసఫ్, సంజీవరెడ్డి, రమేష్, అనీష్, అభిషేక్, జి ఆర్ సందీప్, సాయికుమార్, శేఖర్, నదీమ్, హితేష్, హమీద్, భాష, జగదీష్, శివ యాదవ్, ఆదర్శ్, అనూష జస్వాల్, తదితరులు పాల్గొనడం జరిగింది.



# ప్రఖ్యాత అజ్మీర్ దర్గా కు చాదర్ ను సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి



( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 4:**
రాజస్థాన్ లోని ప్రఖ్యాత అజ్మీర్ దర్గాకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాదర్‌ను సమర్పించారు. అజ్మీర్ దర్గా ఉర్సు ఉత్సవాల్లో సమర్పించే చాదర్‌ను ముస్లిం మతపెద్దల ముందు ప్రదర్శించి ప్రార్థనలు చేసిన అనంతరం సంప్రదాయ బద్ధంగా సాగనంపారు.ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ,కొండా సురేఖ ,ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి ,ఎమ్మెల్సీ ఆమెర్ అలీ ఖాన్ ,వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ లతో పాటు పలువురు ముస్లిం మతపెద్దలు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# స్వంత నిధులతో నిత్య హోమ్స్ వాటర్ లైన్ ఏర్పాటు



**వెలుతురు, హయత్ నగర్, జనవరి 4:**
హయత్ నగర్ డివిజన్ పరిధిలోని నిత్య హోమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు దాదాపు12 లక్షల రూపాయల తమ స్వంత నిధులతో ఏర్పాటు చేసుకున్న నూతన వాటర్ లైన్ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ,వనస్థలిపురం మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్, నాయకులు దీపావళి శ్రావణ్,సత్తిరెడ్డి,దీపావళి శ్రీకాంత్ మరియు కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# లూయిస్ బ్రెయిలి 216వ జయంతి వేడుకల్లోపాల్గొన్నఎమ్మెల్సీకోదండరాం






( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 4:**
లూయిస్ బ్రెయిలి 216వ జయంతి వేడుకలు మూసారాంబాగ్‌లోని గవర్నమెంట్ హోం ఫర్ బ్లైండ్ బాయ్స్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ, “ఈరోజు చరిత్రలో కీలకమైన రోజు. లూయిస్ బ్రెయిలీ తన మూడవ ఏటా చూపు కోల్పోయినా, అతడి పట్టుదల, కృషి అంధులకు కొత్త ఆశలు ఇచ్చాయి. ఆయన రూపొందించిన బ్రెయిలీ లిపి ఎందరో దృష్టిలోపం ఉన్నవారి జీవితాల్లో ఆశాదీపంగా మారింది. మనుషులందరూ సమానమే. రాజ్యాంగం అందరికీ సమాన అవకాశాలు కల్పించింది. టెక్నాలజీ అందుబాటులోకి రావడం ద్వారా అంధులు సమాజంతో పోటీ పడుతూ చదవగలిగే పరిస్థితులు నెలకొల్పాలి. దీనికోసం సహాయ సహకారాలు అందించడంలో నా వంతు కృషి చేస్తాను.” అని అన్నారు లూయిస్ బ్రెయిలీ పట్టుదల మనకు స్ఫూర్తి. ఆ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ లూయిస్ బ్రెయిలి జయంతిని పురస్కరించుకుని విద్యార్థులతో కలిసి ప్రత్యేక కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటివలే ప్రభుత్వ ఉదోగాలు సాధించిన విద్యార్థులకు సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పౌరసమాజ ప్రతినిధులు పాల్గొని లూయిస్ బ్రెయిలీ విశేష సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం..

# ఎదురుదాడి రాజకీయాలు !

తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్‌కు ఇప్పుడు ఎదురుదాడి రాజకీయాలు తప్ప మరోటి కానరావడం లేదు. ఎపిలో కూడా జగన్ ఇదే తరహాలో విమర్శలకు దిగుతున్నారు. అధికారం కోల్పోయిన జగన్, కెసిఆర్ ఇద్దరు కూడా ఇప్పుడు తమ అవినీతి బయటపడకుండా, కేసులు ముందుకు రాకుండా తంటాలు పడుతున్నారు. అయితే ఇవేవీ ఆగే సూచనలు కనిపించడం లేదు. ఈ లోపు ఈ ఫార్ములా కార్ రేస్ కేటిఆర్‌కు ఉచ్చు బిగిస్తోంది. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణను అప్పులకుప్పగా చేసి పోయారు. అప్పులకు వడ్డీలు కట్టుకునే దుస్థితి ఇప్పుడు కాంగంరెస్‌కు చుట్టుకుంది. రైతుబంధు పేరుతో వేలకోట్లు దోచిపెట్టారు. ధరణి పేరుతో భూములన్నీ మాయం చేశారు. కాళేశ్వరంతో ప్రజాధనం వృధా చేశారు. ఇవన్నీ కూడా కళ్ల ముందు కనిపిస్తున్నాయి. కానీ ఇప్పుడు వాటిని వదిలి ఎదురుదాడి చేయడం, విమర్శలు చేయడం అలవాటుగా చేసుకున్నారు. బిసిల గురించి కవిత తదితరులంతా గగ్గోలు పెడుతున్న తీరు ప్రజల్లో అసహ్యం కలిగిస్తోంది. పదేళ్ల పాలనలో సర్వ వ్యవస్థలను భ్రష్టు పట్టించిన బిఆర్ఎస్ కుటుంబం ఇప్పుడు నీతి వాక్యాలు వల్లిస్తోంది. హాస్టళ్ల గురించి మాట్లాడు తున్నారు. హాస్టళ్లు బాగు చేసివుంటే ఇప్పుడే ఎందుకు సమస్యలు వచ్చి పడ్డాయో బిఆర్ఎస్ నేతలు చెప్పాలి. ప్రాజెక్టులను పూర్తి చేస్తే నీటి సమస్యలు ఎందుకు వస్తున్నాయో కెసిఆర్ కుటుంబం చెప్పాలి. ఇప్పటికే పార్టీలో ఉన్న అనేకమంది నేతలు ఇక లాభం లేదని పక్కచూపులు చూస్తున్నారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండడంతో ప్రభుత్వానికి కూడా పెద్దగా కార్యక్రమాలు చేపట్టే వీలు లేకుండా పోయింది. అసెంబ్లీలో కెటిఆర్, హరీష్ రావులు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడి పరువు పోగొట్టుకుంటున్నారు. గతంలో విపక్ష కాంగ్రెస్‌కు అసలు మాట్లాడే అవకాశం ఇవ్వలేదన్నది మరచి పోయారు. ఇకపోతే ఇప్పుడు బిఆర్ఎస్‌ను బొందపెట్టడమే లక్ష్యంగ కాంగ్రెస్ బిజెపిలు పావులు కదుపుతున్నాయి. ఎందుకంటే ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలు కొందరు జారుకున్నారు. కెసిఆర్ కుటుంబ అవినీతిపై చర్చిస్తున్నారు. ఈ కార్ రేసింగ్‌లో ఇడి విచారణను కెటిఆర్ ఎదుర్కోవాల్సి ఉంది. అధికారంలో లేకున్నా ఎపిలో విపక్షంగా టిడిపి ఉన్నా బలంగా నిలబడి తిరిగి అధికారం దక్కించుకుంది. పదేళ్లు అధికారంలో ఉన్నా కుటుంబ పాలన వల్ల బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది. అనేక అక్రమాలను మూటకట్టుకుంది. అవే ఇప్పుడు యమపాశాలై వెన్నాడు తున్నాయి. ఓటమి తరవాత ఇక్కడ బిఆర్ఎస్, ఎపిలో వైసిపి ఒకే తరహా డ్రామాలు ఆడుతున్నాయి. ఎమ్మెల్యేలను లేదా ఎంపిలను లేదా క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను చేర్చుకోవడంలో తెలంగాణలో పోటీ కేవలం కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంది. ఈ రెండు పార్టీలు ఆధిపత్యం లక్ష్యంగా పెట్టుకుని పోరాడుతున్నాయి. దీంతో విపక్ష బిఆర్ఎస్‌లో చేరేందుకు ఎవరు కూడా ముందుకు రావడం లేదు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అత్యధిక సర్పంచ్ సీట్లు గెలిస్తేనే.రాజకీయంగా నిలుస్తుంది. అందుకే మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారం, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేసీఆర్ రంగంలోకి దిగాలని కోరుకుంటున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో కీలకంగా వ్యవహరిస్తారని అంతా అనుకున్నారు. కానీ అలాంటిదేమీ జరగలేదు. అసెంబ్లీ ద్వారా వచ్చిన అవకాశాన్ని కెసిఆర్ వదులుకున్నారు. రైతుల పార్టీ బీఆర్ఎస్ అని చెప్పేందుకు రైతుబంధు గురించి మాట్లాడుతున్నారు. కానీ అప్పనంగా ఖజానాను దోచిపెట్టి, అప్పులు చేసిన విషయాన్ని ఒపపుకోవడం లేదు. బీఆర్ఎస్ పార్టీతోనే రైతులకు లాభం జరుగుతుందని కెసిఆర్ ఎన్నికల ముందు యాత్ర ద్వారా చెప్పే ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు. ఇప్పటికిప్పుడు బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. కాంగ్రెస్ పార్టీ గెలుపు అంతా సీఎం రేవంత్ రెడ్డి తన భుజాల మీద వేసుకుని 8 ఎంపి స్థానాలు గెలుచుకున్నారు. బిఆర్ఎస్‌ను పూర్తిగా దెబ్బతీసేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. అందుకే కాళేశ్వరం విచారణ సాగుతోంది. ఈ కార్ రేసింగ్‌లో ఇడి కూడా రంగంలోకి దిగింది. ఈ క్రమంలో గులాబీ పార్టీని నిలుపుకునేందుకు మాజీ సీఎం ఆ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగుతారని అనుకుంటున్నా.. ఆయన సైలెంట్‌గా ఉన్నారు. ప్రత్యర్థి పార్టీ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారంటూ కాంగ్రెస్ మంత్రులు వ్యాఖ్యలు చేస్తున్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని బిజపి, బిఆర్ఎస్‌లు ప్రచారం చేస్తున్నా అది పెద్దగా ప్రజలు పట్టించుకునే స్థియిలో లేదు. స్థానిక ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోతుందని జోస్యం చెబుతోంది. అయితే ఈ మూడు పార్టీలు తమదైన శైలిలో మానసిక యుద్దానికి తెర లేపాయి. ఎపిలో జగన్ ప్రభుత్వంలో బియ్యం కుంభకోణం కలకలం రేపుతోంది. పేదల బియ్యాన్ని అప్పనంగా బొక్కారు. అప్పులుచేసి వ్యవస్థలను భ్రష్టు పట్టించారు. ఇలాంటి నేతల కారణంగా ఆయా రాష్ట్రాలు దివాళా తీస్తున్నాయి.

# మునుపటి ఛరిష్మా మళ్లీ వచ్చేనా

- బిసి నినాదంతో బిఆర్ఎస్ యత్నం
- స్థానిక ఎన్నికలు లక్ష్యంగా రాజకీయం



హైదరాబాద్,జనవరి4( వెలుతురు):
బిఆర్ఎస్ బిసి నినాదం ఎత్తుకుంది. కవిత సవాళ్లు విసురుతోంది. ఇవి నిజమూనా..అయితే..రాజకీయాల నుంచి తప్పుకుంటానంటూ కవిత సవాళ్లు చేస్తోంది. దీంతో ఆమెపై కాంగ్రెస్ ఎదురుదాడి చేస్తోంది. పదేళ్లు బిసిలను దూరం పెట్టిన ఘనులని ఎదురుదాడితో కాంగ్రెస్ విమర్శలు చేస్తోంది. రానున్న స్థానిక ఎన్నికల్లో గెలిస్తేనే..బిఆర్ఎస్ నిలుస్తుంది. లేకుంటే ఇప్పుడున్న పరిస్థితి కన్నా దారుణంగా ఉంటుంది. అందుకే బిసి నినాదాన్ని ఎత్తుకుంది. పార్టీలో ఉండేవారు జరుకోకుండా ఉండాలన్న కసరత్తు చేస్తున్నారు. ఎదురుదాడితో పాటు, రైతు భరోసా, బిసి నినాదంతో ముందుకు సాగుతున్నారు. అయితే కెసిఆర్ మారోమారు రంగంలోకి దిగాలని కేడర్ కోరుకుంటోంది. ఉద్యమం నాటి కెసిఆర్‌ను చూస్తారని అంటున్నా..ఆయన పెద్దగా కదిలి రావడం లేదు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉండదని, ఎన్నికల తరవాత గందరగోళం ఏర్పడుతుందని అంటున్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని పదేళ్ల తమ పాలనలో తీసుకున్న చర్యలను వివరిస్తూ, ప్రజల్లోకి వెళ్లేలా ప్రచార కార్యక్రమాలను బిఆర్ఎస్ సిద్ధం చేస్తోంది. ప్రజల్ని మళ్లీ ఉద్యమ స్థాయిలో సిద్ధం చేయాలని కేటిఆర్ పట్టుదలగా ఉన్నారు. జనాల సమస్యలను దృష్టిలో పెట్టుకుని వర్కింగ్ ప్రెసిడింట్, మాజీమంత్రులు కేటీయార్, హరీష్ రావులే అడపాదడపా జనంలోకి వెళుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని చూస్తుంటే బీఆర్ఎస్ అభ్యర్థులను జనాలు పట్టించుకుంటున్నట్లు లేదు. క్యాడర్ సహకారం లేకపోవడంతో నేతలు నిమిత్త మాత్రులుగా మగిలిపోతున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా విజయం సాధిస్తామన్న అంచనాలు తలకిందులు అయ్యాయి. దీంతో కారు క్యాడర్‌లో నిరూత్సాహం ఆవహించింది. దాన్ని పోగొట్టే ప్రయత్నంలో కేటిఆర్ పలు మీటింగ్‌లు పెట్టినా పెద్దగా ఫలితం రావడం లేదు. ఈ క్రమంలోనే స్థానిక ఎన్నికల తర్వాత రాష్ట్రంలో గందరగోళ రాజకీయాలు ఉంటాయని ఛోటామోటా నేతలు కార్యకర్తలకు సర్దిచెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలే సూచనలు ఉన్నట్లు చెపుతున్నారు. 104 మంది ఎమ్మెల్యేలు ఉంటేనే బీజేపీ తన ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం చేసిందని, 64 స్థానాలున్న కాంగ్రెస్ ను కూల్చడం పెద్ద కష్టం కాదని సూత్రీకరిస్తున్నారు. కేటీఆర్, హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు లాంటి నేతలు కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని, రేవంత్ రెడ్డి బీజేపీలో చేరడం ఖాయమని ప్రచారం చేసారు. ఇదంతా చూస్తుంటే పార్టీ క్యాడర్ ను , లీడర్లను కాపాడుకోవడంతో పాటు కార్యకర్తలను కాపాడుకునే వ్యూహంతోనే బీఆర్ఎస్ నేతలు ఈ మైండ్ గేమ్ కు సిద్ధమయినట్లు తెలుస్తోంది. ఎన్నికల్లో గెలవడానికి ఎలాంటి అస్త్రలనైనా ఉపయోగించేందుకు రాజకీయ పార్టీలు వెనుకాడవు. అయితే కాంగ్రెస్ పార్టీ కూలుతుందని బీజేపీ-బీఆర్ఎస్ నేతలు చెప్పడం రానున్న రోజుల్లో ఈ రెండు పార్టీల మైత్రికి ఇదేమైనా నాందియా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. బీజేపీకి ప్రధాన శత్రువు జాతీయ స్థాయిలో కాంగ్రెస్ మాత్రమే. బీఆర్ఎస్ జాతీయ పార్టీగా రిజిస్టర్ అయినా దాని ప్రభావం జాతీయ రాజకీయాల్లో ఏ మాత్రం లేదు. కాబట్టి దక్షిణాది రాష్ట్రాల్లో కాంగ్రెస్ కన్నా ప్రాంతీయ పార్టీలు ఉంటేనే బీజేపీకి లాభం. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు- మిత్రులు ఉండరన్న నానుడి బీజేపీ- బీఆర్ఎస్ కు వర్తిస్తుంది. అదే రీతిలో శత్రువు-శత్రువు మిత్రువు అన్న నానుడి కూడా ఈ రెండు పార్టీలకు వర్తిస్తుంది. ఎందుకంటే.. జాతీయ స్థాయిలో బీజేపీకి శత్రువు కాంగ్రెస్, రాష్ట్రస్థాయిలో బీఆర్ఎస్ కు శత్రువు కాంగ్రెస్. ఈ సూత్రం ప్రకారం... బీజేపీ- బీఆర్ఎస్ లు రానున్న రోజుల్లో కాంగ్రెస్‌ను గద్దె దింపే ప్రయత్నాలు చేసే అవకాశం లేకపోలేదు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను ఈ రెండు పార్టీలు చేర్చుకుంటాయా లేక, బీఆర్ఎస్,బీజేపీ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ చేర్చుకుని కౌంటర్ ఎటాక్ చేస్తుందా... అన్నది మాత్రం వేచిచూడాల్సిందే.

# ఆర్థిక అభివృద్ధి విధానాలు మారాలి

- ఎన్‌డిఎ నేతలు కూడా చర్చించాలి
- తీవ్ర ఆర్థిక ఒడిదుడుకుల్లో సగటు ప్రజలు
- ఆదానీ వ్యవహారంపై నోరుమెదపని మోడీ



న్యూఢిల్లీ,జనవరి4( వెలుతురు):
కొత్త ఏడాదిలో మరింత జోష్‌తో పనిచేస్తామని ప్రధాని ప్రకటించారు. సమిష్టిగా ముందుకు సాగుతున్నామని అంటున్నారు. అయితే ఎన్‌డిఎ పక్షాల దయాదాక్షిణ్యాల మీద మోడీ ప్రభుత్వం నడుస్తోంది. అవత కాంగ్రెస్ పార్టీ కూడా అవకాశం కోసం ఎదురు చూస్తోంది. ఈ క్రమంలో ఎప్పుడు ఏమైనా జరగవచ్చు. మోడీ తన నిరంకుశ భావజాలం నుంచి బయటపడితేనే ఎన్‌డిఎ పక్షాలకు అనుకూలంగా ఉండగలరు. వివిధ రాష్ట్రాల్లో సమస్యలు, వాటి పనులు నెరవేర్చాల్సి ఉంటుంది. వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ తిరులేని నేతగా పాలన సాగించారు. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం కూడా బలంగా ఉంది. ఆదానీ, అంబానీల సేవలె మునిగిపోయారనన్న విమర్శలు బలపడుతున్నాయి. తాజాగా ఆదానీ, సెబీ వ్యవహారంపై దుమారం రేగుతోంది. జెపిసి విచారణకు విపక్షాలు డిమాండ చేస్తున్నాయి. అయితే ఈ వ్యవహారాన్ని పెద్దగా పట్టించుకున్నట్లుగా కనిపించడం లేదు. మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నామంటేనే..ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారని గర్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పకుండా ఉంటే బాగుండేది. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నా మంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్దంగా లేరని గుర్తించాలి. అయితే పాలకులు సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామంటున్నారు. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జివస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జివస్టీ వసూళ్లు నెలకు లక్షా 70 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటున్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. ఎసి గదుల్లో కూర్చుని ఆలోచిస్తే ఎన్నటికీ అంటే 2047 నాటికి కూడా ప్రజల బతుకులు బాగుపడవని గుర్తించాలి. సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉంది. గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయని చంకలు గుద్దుకోవడంతో సరిపుచ్చితే మార్పు రాదు.. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడిందంటున్నారుద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిందన్న మాటలు శుద్ద అబద్దం. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించాల్సి ఉంది.

# ముక్కోటికి ఉత్తర ద్వార దర్శనం పవిత్రం



తిరుమల,జనవరి4( వెలుతురు):
ఈ ఏడాది ముక్కోటి ఏకాదశి జనవరి 10న వచ్చింది. ఆరోజున దాదాపు ప్రతి దేవాలయంలో ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేస్తారు. అంతే కాదు దగ్గరలో పుణ్య నదులు ఉంటే వాటిలో స్నానమాచరిస్తారు. అలా చేస్తే కోటి పుణ్యాల ఫలం దక్కుతుందని పురాణాలు చెబుతున్నాయి. సూర్య భగవానుడు ఉత్తరాయణ పుణ్య కాలానికి ముందు వచ్చే ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అంటారని పండితులు చెబుతున్నారు. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించిన తరువాత మకర సంక్రమణం మధ్యలో ముక్కోటి ఏకాదశి వస్తుంది. దీనినే వైకుంఠ ఏకాదశి అని కూడా అంటారు. ఆ రోజున అంటే జనవరి 10 వ తేదీన వైష్ణవ సంబంధ ఆలయాల్లో తెల్లవారుజామునే ఉత్తర ద్వారం ద్వారా స్వామిని దర్శించుకుంటారు. ముక్కోటి ఏకాదశి రోజున న వేకువజామునే లేచి, తలారా స్నానం చేసి.. ఉత్తర ద్వారం గుండా వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం సాంప్రదాయంగా వస్తోంది. హిందువులు ఆధ్యాత్మికమైన విషయాల్లో చాలా శ్రద్ధ చూపుతారు. పండుగలకు.. విశేషమైన రోజులలో ప్రత్యేకమైన పూజలు నిర్వహిస్తారు. ఇక ఏకాదశి రోజుల్లో విష్ణు సంబంధమైన ఆలయాలను సందర్శిస్తారు. ఇక ముక్కోటి ఏకాదశి అంటే వేరే చెప్పనక్కరలేదు. పురాణాల ప్రకారం మహావిష్ణువు గరుడ వాహనంపై మూడు కోట్ల దేవతలతో భూలోకానికి వచ్చి భక్తుల కోర్కెలను తీరుస్తారు. అందుకే ఈ ఏకాదశిని ముక్కోటి ఏకాదశి అంటారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏరాదశులతో సమానమని పండితులు చెబుతారు. క్షీర సముద్రాన్ని మథించేటప్పుడు .. ఈ రోజునే హాలాహలం.. అమృతం పుట్టాయ ఆధ్యాత్మిక గ్రంథాల ద్వారా తెలుస్తుంది. పరమేశ్వరుడు.. హాలాహలం మింగి కంఠం దగ్గర ఉంచుకోగా... అమృతాన్ని దేవతలు అందరూ పంచుకున్నారు. అప్పటి నుంచి పరమేశ్వరుడి నీలకంఠేశ్వరుడు అని కూడా పిలవడం మొదలు పెట్టారు. విష్ణు పురాణం .. ప్రకారం.. మహా విష్ణువు ఆ రోజున వైకుంఠ ద్వారాలను తెరిచాడని పండితులు చెబుతున్నారు. ఇద్దరు రాక్షసులు.. మహా విష్ణువును దర్శించుకొనేందుకు ఎంతో కాలంగా ఆ ద్వారాల దగ్గర వేచి యున్నారట. ఆ రాక్షసులు పూర్వ జన్మలో చేసిన పాపాల వలన రాక్షసులుగా జన్మించారు. ఆ రాక్షసులు తమ పాపాలను నివృత్తి చేసి.. వైకుంఠ ప్రవేశం కల్పించాలని విష్ణుమూర్తిని కోరారు. అప్పుడు పుష్యమాసం ఏకాదశి రోజున వైకుంఠ ద్వారం తెరిచి.. వారికి ముక్తిని ప్రసాదించాడట. అందుకే ముక్కోటి ఏకాదశి రోజున వైకుంఠ ద్వారాన్ని తలపించే విధంగా వైష్ణవ ఆలయాల్లో ద్వారాలను ఏర్పాటు చేస్తారు.

# సామాజిక ఉద్యమ కారులు మంద కృష్ణన్న, జాజుల శ్రీనన్న, హైకోర్టు సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్ గార్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ ఉద్యమనేత లింగంగౌడ్



సామాజిక ఉద్యమ కారులు మంద కృష్ణన్న,జాజుల శ్రీనన్న గార్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన లింగంగౌడ్

**హైదరాబాద్ వెలుతురు జనవరి 04:**
నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని హైకోర్టు సీనియర్ న్యాయవాది రాపోలు భాస్కర్ అన్నారు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అధ్వర్యంలో బీసీ ఉద్యమ కారులు కలిసి భాస్కర్ గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# గండి చెరువు గ్రామ అభివృద్ధి కోసం అధికారుల సమావేశం



**వెలుతురు, అబ్దుల్లా పూర్ మెట్, జనవరి 4:**
అబ్దుల్లా పూర్ మెట్ మండలం గండి చెరువు గ్రామ అభివృద్ధి పనుల కోసం ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే 50 లక్షల రూపాయలు అభివృద్ధి పనుల కోసం డి ఈ సయ్యద్ అబ్బాస్ ,ఏఈ స్పెషల్ ఆఫీసర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి పనుల కోసం చర్చించారు, గ్రామ పంచాయతీ నాయకులు జక్క సంజీవ రెడ్డి ,ఏఎంసి వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి ,డైరెక్టర్ జక్క కృష్ణారెడ్డి టెంపుల్ కమిటీ చైర్మన్ జక్క రవీందర్ రెడ్డి ,మాజీ ఉపసర్పంచ్ శేఖర్ రెడ్డి ,మాజీ మెంబర్స్ బరిగల లలిత కిషన్ ,జక్క అర్చన రంగారెడ్డి పూజారి సంతోష సుధాకర్ ,గుర్రం శ్రీనివాస్ రెడ్డి గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాము గ్రామ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి, కారోబార్ కుమార్ మహిళా సంఘాల మహిళలు అంగన్వాడి టీచర్ ఆశా వర్కర్ ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొని గ్రామ అభివృద్ధి పనులు బీసీ రోడ్లు డ్రైనేజ్ వర్కులు శ్రీ రంగనాయక స్వామి గుట్ట పైకి సిసి రోడ్డు ,ఆర్టీసీ బస్సు తదితర సమస్యలపై చర్చించారు, ఈ ఆవేశంలో గ్రామస్తులు పాల్గొన్నారు,

# ప్రభుత్వ పథకాలే ప్రజలకు నూతన సంవత్సర కానుకగా అందజేస్తాం

- మైనంపల్లి హనుమంతరావు

- **మైనంపల్లికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కొప్పిశెట్టి దినేష్ కుమార్, గంధం రాజులు**



**కూకట్ పల్లి జనవరి 4 వెలుతురు:**
ప్రభుత్వ పథకాలే ప్రజలకు నూతన సంవత్సర కానుకగా అందజేస్తామని మల్కాజ్గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ, మల్కాజ్గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మైనంపల్లి హనుమంత రావుని శనివారం ఆయన నివాసం వద్ద కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కపిల్ రాజ్, గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్, కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ గంధం రాజులు మర్యాదపూర్వకంగా కలిసినూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరం ప్రజలందరికీ మంచి జరగాలని, రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ అందించే పథకాలు ప్రజలకు నూతన సంవత్సర కానుకలుగా చేరుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట శ్రీనివాస్ గౌడ్, రాజేష్ యాదవ్, సుబ్బు నాయుడు తదితరులు పాల్గొన్నారు.





# యత్ర నార్యస్తు పూజ్యంతే, రమంతే తత్ర దేవతా

- ఏజియం సతీష్

**కొత్తపేట వెలుతురు జనవరి 04:**
శనివారం కొత్తపేటలోని శ్రీ చైతన్య పాఠశాలలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా బేటీ సమ్మాన్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసారు. ఎక్కడ స్త్రీలను దేవతలుగా భావించి గౌరవిస్తారో అక్కడ సర్వ సంపదలు విలసిల్లుతాయని ఏ.జి.యం. సతీష్ అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా. శిల్ప ఫిజియోథెరపిస్టు విచ్చేశారు. బాలికలందరు ఆత్మ విశ్వాసం తో ముందడుగు వేయాలని పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియ అన్నారు. డా. శిల్ప మాట్లాడుతూ ప్రతి రంగంలో ఆడపిల్లలు ఆత్మ విశ్వాసంతో అడుగు ముందుకు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఐ.రవీంద్ర రెడ్డి, కో ఆర్డినేటర్ జితేందర్, డీన్ నరేశ్, సి. బ్యాచ్ ఇంచార్జ్ సుధాకర్, ప్రైమరీ ఇంచార్జ్ భాగ్యలక్ష్మి, ఏ ఓ గుణశేఖర్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కూకట్పల్లిలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే తీరును పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్...



**కూకట్ పల్లి జనవరి 4 వెలుతురు:**
కూకట్ పల్లి ప్రాంతంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం అధికారులు చేస్తున్న సర్వే తీరును కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శనివారం పరిశీలించారు. నియోజకవర్గ పరిధిలోని బోయిన్పల్లి డివిజన్ అబ్రహార్ నగర్ లో ఆయన స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి సర్వే జరుగుతున్న తీరుపై స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడం జరుగుతుందని ఎవరు ఆందోళనకు గురి కావద్దని ఈ సందర్భంగా రమేష్ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు యాదగిరి, పుష్ప రెడ్డి , గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, సతీష్ రెడ్డి, మల్లికార్జున్ యాదవ్, రాజేందర్, అస్లాం, అంజాద్, షహేన్షా ,గౌస్ ,మైఖేల్, తదితరులు పాల్గొన్నారు.

# జగదీశ్వర్ గౌడ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన విద్య కల్పన ఏకాంత్ గౌడ్...



**కూకట్ పల్లి జనవరి 4 వెలుతురు:**
నూతన సంవత్సర సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ కు రాష్ట్ర నాయకులు ఏకాంత్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు విద్య కల్పన ఏకాంత్ గౌడ్, శనివారం నియోజకవర్గం, డివిజన్ నాయకులతో కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం సీనియర్ నాయకులు గణేష్ గౌడ్, అల్వాల్ భాస్కర్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు పల్నాటి అశోక్, ప్రధాన కార్యదర్శి యస్. పి. జీతేందర్, రంగారెడ్డి జిల్లా యవజన కాంగ్రెస్ సెక్రటరీ శృతి శ్రీకాంత్ గౌడ్, బొట్టు శ్రీను, మునిశ్వర్ రావు, పోతురాజు, డివిజన్ యూవజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భాస్కర్, వినోద్, షాలిని, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# పటేల్ రమేష్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దొడ్ల వెంకటేష్ గౌడ్..



**కూకట్ పల్లి జనవరి 4 వెలుతురు:**
నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డిని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శనివారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ ని తన కార్యాలయంలో జి.ఎచ్.ఎం.సి ఇంజనీరింగ్ విభాగం ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి మిఠాయిలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, శివరాజ్ గౌడ్, బోయకిషన్, పోశెట్టి గౌడ్, మోజెస్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర యవజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డిని కలసిన యువజన కాంగ్రెస్ నాయకులు..



**కూకట్ పల్లి జనవరి 4 వెలుతురు:**
శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని రంగారెడ్డి జిల్లా యవజన కాంగ్రెస్ సెక్రటరీ ఉప్పల శృతి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో యవజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా యవజన కాంగ్రెస్ అధ్యక్షులు నాగేందర్ రెడ్డి లను యువజన కాంగ్రెస్ నాయకులు శనివారం గాంధీభవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు విద్యకల్పన ఏకాంత్ గౌడ్, సీనియర్ నాయకులు అల్వాల్ భాస్కర్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు అశోక్, ప్రధానకార్యదర్శి జీతేందర్, డివిజన్ యవజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భాస్కర్, యవజన నాయకులు వినోద్, బొట్టు శ్రీను, షాలిని, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ డివిజన్ నూతన అధ్యక్షుల అభిప్రాయ సేకరణకు హాజరైన హర్షణపల్లి సూర్యారావు...



**కూకట్ పల్లి జనవరి 4 వెలుతురు:**
ఉప్పల్ నియోజకవర్గ మీర్పేట్ హెచ్ బి కాలనీలో శనివారం భారతీయ జనతా పార్టీ డివిజన్ నూతన అధ్యక్షుల అభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు, అర్షపల్లి సూర్యారావు ఇంచార్జీగా హాజరై అబిప్రాయ సేకరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇద్దరు అధ్యక్షులుగా మునుగంటి రాంప్రదీప్, వి. సందీప్ యాదవ్ పోటీలో పాల్గొనడంతో అందరి సమక్షంలో అభిప్రాయ సేకరణ నిర్వహించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో శక్తి కేంద్రాలు, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కృష్ణ రాజ్ పుత్...



**కూకట్ పల్లి జనవరి 3 వెలుతురు:**
తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు కృష్ణ రాజ్ పుత్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# కర్నాటి పార్వతమ్మ దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్




**వెలుతురు, మునుగోడు, జనవరి 4:** మునుగోడు నియోజక వర్గం నాంపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కర్నాటి విద్యాసాగర్ మాతృమూర్తి కర్నాటి పార్వతమ్మ దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ పరామర్శించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు పాల్వాయి స్రవంతి రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్లు వై.సతీష్ రెడ్డి, దినేష్ చౌదరి, రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి, వలమల్ల కృష్ణ, కడారి స్వామి యాదవ్, పదాల సతీష్, నూకల యుగంధర్ రెడ్డి, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు,

# కోర్టు సముదాయ భవనం మొదటి ప్రతిపాదించిన స్థలంలోనే నిర్మించాలి

## తహసిల్దార్ కు వినతి

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 4**

రామన్నపేట కు మంజూరైన సీనియర్ సివిల్ అదనపు కోర్టును మొదట ప్రతిపాదించిన కొమ్మాయిగూడం దారిలోనే నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. కొమ్మాయిగూడెం, రామన్నపేట ప్రాంత ప్రజలతో కలసి స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్ కు వినతిపత్రం అందించి అనంతరం మాట్లాడుతూ మొదట రెవెన్యూ శాఖ కొమ్మయిగూడెం రహదారిలో ఐదు ఎకరాల భూమి కేటాయించి కోర్టుకు ప్రతిపాదించారు. కోర్టుకు అనువైన స్థలం కావడంతో పరిసర భూముల్లో యజమానులు కూడా బాట ఇవ్వడానికి ముందుకు వచ్చారు కానీ ప్రస్తుతం అంబుజా ఆదాని సిమెంట్ పరిశ్రమ పడుతుందని సాకుతో శివనేనిగూడెం ప్రాంతానికి మార్చడం ఈ ప్రాంతానికి తీవ్రమైన అన్యాయం చేయడం జరుగుతుందని అన్నారు. అంబుజా సిమెంట్ పరిశ్రమ నెలకొల్పితే ప్రజలు ప్రతిఘటిస్తారని కోర్టును కూడా ఇదే ప్రాంతంలో నెలకొల్పాలని అన్నారు. శివనేనిగూడెం ప్రాంతంలో పెడితే సుదూర మండలాలకు నుంచి వచ్చే ప్రజలకు రామన్నపేట పట్టణ అభివృద్ధికి ఆటంకంగా మారుతుందని అక్కడ క్రషర్ మిల్లులు, ఐడియాల్ కంపెనీ కాలుష్యం, శబ్దాల మూలంగా కోర్టుకు తీవ్రంగా నష్టం జరుగుతుందని అన్నారు.మొదట ప్రతిపాదించిన స్థలంలోనే కోర్టును కేటాయించాలని, లేనిపక్షంలో రామన్నపేట మండల ప్రజలతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకులు ఎండి రెహాన్,సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి నగేష్, నాయకులు గొరిగే సోములు, బావండ్లపల్లి బాలరాజు,సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు ఎర్ర రవీందర్ పొట్ల చెరువు నాగయ్య,గౌడ సంఘం అధ్యక్షులు ఎర్ర వెంకటేశం టిఆర్ఎస్ నాయకులు బాలగొని నరసింహ,గుండు లింగయ్య,వీరమల్ల ముత్తయ్య,ఎర్ర సత్తయ్య, గోపగోని శంకరయ్య,గోపగోని భాస్కర్, శానగొండ రాము,గుణగంటి మల్లేశం,జల్లెల మల్లేశం, మచ్చ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం కల్లు గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- **కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బావండ్లపల్లి బాలరాజు**

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 4**

కళ్ళు గీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్ల పెల్లి బాలరాజు అన్నారు.రామన్నపేట మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో కల్లు గీత కార్మిక సంఘం సభ్యత్వం కార్యక్రమంలో ఈరోజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని గీత కార్మికులు జిల్లాలో 20,000 వేలు కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. తాళ్లు ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగే కాళ్లు,చేతులు విరగడం, నడుము పడిపోవడం చనిపోవడం జరుగుతుంది. సంవత్సరానికి సుమారు 60 మంది చెట్టుపై నుంచి జారి పడుతున్నారు వీరిలో 12 మంది చనిపోతున్నారు. అంటే సరాసరి రోజు ఒకసారి ఒకరు చనిపోతున్నారు. ఇంత ప్రమాదం ఏ వృత్తిలో లేదు. అయినా బతుకుతేరువు కోస%శీ% వృత్తి ప్రమాదమైనప్పటికి చేస్తున్నారు. ప్రమాదాలను నివారించడానికి కాటమయ్య రక్షణ సేఫ్టీ కిట్టులను కల్లుగీత వృత్తి చేసే వారందరికీ పంపిణీ చేయాలని రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరగి భూములకు విపరీతంగా ధరలు పెరగడంతో తాటి ఈత చెట్లను నరికి వేస్తున్నారు. రోజు రోజుకు వనరులు తరిగిపోతున్నాయి. లిక్కర్, బెల్టు షాపుల శీతల పానీయాల వలన ప్రజల ఆరోగ్యానికి హానికరమైనప్పటికీ ప్రభుత్వాలు నియంత్రించడం లేదు వాటి వలన కల్లు అమ్మకాలు పడిపోతున్నాయి. ప్రకృతి పానీయమైన ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే కల్లుకు మార్కెట్ లేదు ప్రభుత్వాలు ప్రచారం చేయడం లేదు నీరా,తాటి,ఈత, ఉత్పత్తుల శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయాలని 5 ఎకరాల భూమి కొనుగోలు చేసి ఇవ్వాలని. 2014 లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత కూడా దీనికి తగిన బడ్జెట్ కేటాయింపులు జరగలేదు. దీని ద్వారా ఎలాంటి పథకాలు అమలు కాలేదు. దీని లక్ష్యం గీత కార్మికులను ఆర్థికంగా అభివృద్ధి చేయడం, మారుతున్న కాలానికి అనుగునంగా వృత్తిలో అధునీకరణ తీసుకరావడం. కాని అది నేటికి నెరవేరలేదు.ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు 10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు లక్ష చొప్పన ఎక్రేషియా నెల రోజుల లోపు ఇవ్వాలి. మెడికల్ బోర్డు విదానం తొలగించాలి. వృత్తిలో ఎక్కడ ప్రమాదం జరిగినా వర్తింపజేయాలి. గీత కార్మికులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్ ఎలాంటి షరతులు లేకుండా 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి ఇవ్వాలని భర్త చనిపోయిన గీత కార్మికులకు వెంటనే గీతా కార్మికులు పెన్షన్ భార్యకి ఇవ్వాలని చేయూత పథకం ద్వారా కార్మికులందరికి వృత్తిదారులకు ద్విచక్ర వాహనాలు ఇవ్వలి అన్నారు.ప్రతి సొసైటీకి చెట్ల పెంచడానికి 5 ఎకరాలు ప్రభుత్వ భూమి ఇవ్వాలని ఉన్న 560 జివో అమలు చేయాలి.టిడిపి ప్రభుత్వం హయాంలో కోటి వరాల పథకంలోఇచ్చన.26 సొసైటీల భూములకు పెన్సింగ్ చేయించాలి. కల్లుగీత కార్పోరేషన్ నుండి వృత్తిలో చనిపోయిన వారి కుటుంబాలకు ఇస్తున్న తక్షణ సహాయం పెంచాలి. దహన సంస్కారాల కొరకు 50,000లు, గాయాలైన వారికి వైద్య ఖర్చుల కొరకు 25,000లు ఇవ్వాలి. నీరా, తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ప్రతి జిల్లా కేంద్రంలో నీరా ప్రాజెక్టు ఏర్పాట చేసినట్లయితే గౌడ యువతీ, యువకులకు ఉపాది దొరుకును. తాటి,ఈత చెట్లు నరికిన వారిపై కఠిన చర్యలు తీసుకునే విదంగా కొత్త చట్టం తీసుకరావాలి. ప్రతి గ్రామంలో కమ్యూనిటీ భవనాలు నిర్మించాలి . ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ఎర్ర వెంకటేశం,బాలగోని నరసింహ, గోపగోని మీనయ్య, గుండు లింగయ్య,ఎర్ర సత్తయ్య, వీరమల్ల నరసింహ, గోపగోని శంకరయ్య,కల్లూరి మల్లేశం, ఆకిటి స్వామి,వీరమల్ల ముత్తయ్య,ఆకిటిగణేష్,గోపగోని భాస్కర్ బోయపల్లి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



## ఇద్దరు సీనియర్ ఐపీఎస్ అధికారులకు డైరెక్టర్ జనరల్ హోదా

### ఏపి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**అమరావతి,జనవరి4( వెలుతురు):**

1994 బ్యాచ్‌కు చెందిన ఇద్దరు సీనియర్ ఐపీఎస్ అధికారులకు డైరెక్టర్ జనరల్ హోదా కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. హోంశాఖ ముఖ్యకార్యదర్శిగా ఉన్న కుమార్ విశ్వజిత్, సీఐడీ చీఫ్ ఎ.రవిశంకర్ అయ్యన్నార్‌కు డైరెక్టర్ జనరల్‌గా పదోన్నతి కల్పిస్తూ సీఎస్ కె.విజయానంద్ ఉత్తర్వులిచ్చారు. ఇద్దరు అధికారులు ప్రస్తుతం ఉన్న పోస్టుల్లోనే కొనసాగుతారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.1995 బ్యాచ్‌కు చెందిన ఇద్దరు సీనియర్ ఐఏఎస్ అధికారులకు కూడా పదోన్నతులు కల్పిస్తూ సీఎస్ ఉత్తర్వులు ఇచ్చారు. చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్‌గా ఉన్న జి.జయలక్ష్మి, కార్మికశాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న ఎ.వాణి ప్రసాద్‌లకు ప్రత్యేక ప్రధాన కార్యదర్శులుగా పదోన్నతి కల్పిస్తూ ఆదేశాలు ఇచ్చారు. ప్రస్తుతం వారిద్దరూ అవే పోస్టుల్లో కొనసాగుతారని పేర్కొంటూ ఆదేశాలిచ్చారు.

## యువ నేత దొడ్ల రామకృష్ణ గౌడ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బోయ కిషన్..



**కూకట్ పల్లి జనవరి 4 వెలుతురు:**

నూతన సంవత్సరం సందర్భంగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ను సీనియర్ నాయకుడు బోయ కిషన్ శనివారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోశెట్టి గౌడ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ ఒలంపియాడ్ మండల స్థాయి పోటీలో ద్వితీయ బహుమతి పొందిన బాతుక మల్లేశం



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 4**

రామన్నపేట మండల స్థాయిలో నిర్వహించిన ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొమ్మాయిగూడానికి చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి బాతుక మల్లేశం కు ద్వితీయ బహుమతి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం మురళీధర్, ఎస్ నాగమణి, కే విజయ, వెంకన్న, శ్రీనివాస్ రెడ్డి, గడ్డం శ్రీను, సఫియా బేగం, సమురిన్ ఉపాధ్యాయులు అభినందించడం జరిగింది.

## సీసీ కెమెరాలను గ్రామానికి బహుమతిగా ఇచ్చిన సిరిపురం ఆటో యూనియన్



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 4**

సిరిపురం గ్రామానికి చెందిన ఆటో యూనియన్ వారి గ్రామానికి నాలుగు సీసీ కెమెరాలు బహుమతిగా అందజేసినారు ఈ కార్యక్రమానికి రామన్నపేట సీఐ ఎన్ .వెంకటేశ్వర్లు ఎస్సై పి మల్లయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించినారు. అనంతరం రామన్నపేట సీఐ ఎన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామాలకు సీసీ కెమెరాలు దిక్సూచిగా ఉంటాయని తెలిపినారు. సిరిపురం ఆటో యూనియన్ అభినందించినారు. అనంతరం యూనియన్ నాయకులు రామన్నపేట ఎస్సై పి మల్లయ్య. సిఐ ఎన్ వెంకటేశ్వర్లను సన్మానించినారు.

## మహ్మద్ యూసుఫ్ కి 2,50,000 LOC ని వారి కుమారుడు నదీమ్ కి అందజేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**చండూర్ వెలుతురు జనవరి 04:**

శనివారం రోజున మన ప్రియతమ నాయకులు మునుగోడు శాసనసభ్యుడు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి సహకారం తో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న చండూరు పట్టణ 7వార్డుకు చెందిన మహ్మద్ యూసుఫ్ కి 2,50,000 %బూాజ% ని మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిగారి చేతులమీదుగా వారి కుమారుడు నదీమ్ కి అందజేయడం జరిగింది. కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్ర శేఖర్ గౌడ్ ,మున్సిపల్ వైస్ ఛైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్ ,ట్రస్మా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు పల్లెవెంకన్న, ఇరిగి వెంకటేష్ లు తదితరులు పాల్గొన్నారు

## నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 04 :**




నారాయణఖేడ్టీ ఎస్ యుటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ను, ఎం ఈ ఓ, విశ్వనాథ్ మరియు పుండ్లిక్ ,కాంప్లెక్స్ హెడ్మాస్టర్ తో ,మరియు నారాయణఖేడ్ ఎమ్మార్వో, మరియు నారాయణఖేడ్ ఎస్సై శ్రీశైలం,తో క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి హరి సింగ్ మండల రూరల్ అధ్యక్షులు ఏసుదాస్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ నాయక్, మండల కార్యదర్శి యాదయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జిల్లా కార్యదర్శి హరి సింగ్ సార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.పెండింగ్ లో ఉన్న డి ఏ ను, ప్రకటించాలని కోరారు. సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు వారికి రావాల్సిన డబ్బులను వారి వ్యక్తిగత ఖాతాలో జమ చేయాలని కోరారు..

# అజ్మీర్‌లోని దర్గాకు చాదర్ సమర్పించిన కాంగ్రెస్ నాయకులు...




**జహీరాబాద్ వెలుతురు జనవరి 04:**

అజ్మీర్‌లోని గరీబ్ నవాజ్ హజ్రత్ ఖ్వాజా మొయినుద్దీన్ చిస్తీ దర్గాలో 813వ ఉర్సు ప్రారంభమైంది. అజ్మీర్ దర్గా ఉర్సు సందర్భంగా ప్రతి ఏడాది సమర్పించే 'చాదర్'ను జహీరాబాద్ నియోజకవర్గ ప్రజల తరపున ఝరాసంఘం మండలం చీలపల్లి గ్రామ మాజీ యం.పి.టి.సి హాఫీజ్ శనివారం రోజున హైదరాబాద్ లో జహిరాబాద్ యంపి సురేష్ కుమార్ షేట్కర్, తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సిద్దం.ఉజ్వల్ రెడ్డి, మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్ ల ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మత పెద్దలకు 'చాదర్' ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జహిరాబాద్ నియోజకవర్గ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి...

- **సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సూరి కృష్ణ...**



**జహీరాబాద్ వెలుతురు జనవరి 04:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ సూరి కృష్ణ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం న్యాయమూర్తి విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ.... ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో, పెద్దలను గౌరవిస్తూ, చక్కగా చదువుకోవాలని, చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు నిత్యజీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురుకాకుండా ఉండడానికి, ఒకవేళ సమస్యలువస్తే వాటిని అధిగమించడానికి చట్టాలు తోడ్పాడుతాయని సూచించారు. కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం, మోటారు వాహనాల చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, జువైనైల్ జస్టిస్ యాక్ట్, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలియజేసారు. విద్యార్థులందరూ చట్టాలను గౌరవిస్తూ, అవసరమైతే తోటివారికి తెలియజేప్పుతూ సమాజానికి ఆదర్శవంతంగా, ఉపయోగకరంగా ఉండాలని సూచించారు. మీ చుట్టు బాల్య వివాహ బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే స్థానిక తహసీల్దార్ లేదా స్థానిక పోలీస్ అధికారికి లేదా మండల లీగల్ సర్వీసెస్ కార్యాలయంలో గాని లేదా 1098 కి ఫోన్ ద్వారా తెలుపవచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ గోపాల్, న్యాయవాదులు విజయ్ కుమార్, రాఘవేందర్ నాయక్, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పూత పిందె రాలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి..

- **ఏరువాక కేంద్రం సంగుపేట శాస్త్ర వేత్త రాహుల్ విశ్వకర్మ**



**జహీరాబాద్ వెలుతురు జనవరి 04:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం రంజోల్ లో ఏరువాక కేంద్రం సంగుపేట శాస్త్ర వేత్త రాహుల్ విశ్వకర్మ పుచ్చ కాయ పంటను పరిశీలించారు. పూత పిందె రాలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని రైతులకు తెలిపారు. ముఖ్యంగా నీటి తడులు పరిమితి కి మించి ఇవ్వరాదని సూక్ష్మ పోషకాలు అందించే ఎరువులు వేసుకోవాలని పిందె రాలకుండా ఫ్లా పైరాడి ఫోరాన్ మందు పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో శాస్త్ర వేత్త రాహుల్ విశ్వకర్మ, ఏ ఈ ఓ ప్రదీప్ కుమార్, శ్రీకాంత్, రైతులు కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్, శ్రీనివాస్ రెడ్డి, సంజీవ్ రెడ్డి పాల్గొన్నారు.

# భారత్ పెట్రోల్ బంక్ ప్రారంభించిన కోమటిరెడ్డి శాసనసభ్యులు మునుగోడు




**చండూరు వెలుతురు జనవరి 04:**

చండూరు మండలం, కొండాపురం గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణ ఫిల్లింగ్ స్టేషన్ (భారత్ పెట్రోల్ బంక్)ను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి చేతుల మీదుగా రిబ్బెన కటింగ్ చేసి ప్రారంభించారు. తన చేతుల మీదుగా చేరిగూడ గ్రామానికి చెందిన సర్పంచ్ ట్రాక్టర్లు డీజిల్ నింపారు.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు గాని వాహనదారులకు గాని పెట్రోల్ పంపు అందుబాటులోకి వచ్చిందని చుట్టుపక్కల గ్రామాలస్తులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. అదేవిధంగా ఎలాంటి అవకతవకలు పాల్పడకుండా పెట్రోల్ పంపులు డీజిల్ పెట్రోలు సక్రమంగా పోయాలని పెట్రోల్ పంపు యజమానికి తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్ మర్రిగూడ మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు మేతరి యాదయ్య మరిగూడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ భిమనపల్లి రాములుచు నామాపురం మాజీ ఎంపీటీసీ భీమనపల్లి రాములు చుట్టుపక్కల గ్రామస్తులు పాల్గొన్నారు.

# జెండా గద్దెకు కార్పొరేటర్ పేరిట ఏర్పాటు చేసుకున్న శిలాఫలకాన్ని తొలగించాలి...

- **మున్సిపల్ కమిషనర్, కలెక్టర్ ఫిర్యాదు చేసిన బిజెపి నేత బండారి ఆంజనేయులు...**

**కరీంనగర్ వెలుతురు జనవరి 04:**



కరీంనగర్ పట్టణం 41 వ డివిజన్ కోర్టు నుండి ఆదర్శనగర్ వెళ్లే రహదారిలో స్థానిక ప్రజల జెండా గద్దె వద్ద స్మార్ట్ సిటీ లో భాగంగా రోప్ హైమాస్ లైట్లను ఏర్పాటు చేస్తే, జెండా గద్దెకు ,ప్రభుత్వ సొమ్ముతో ఏర్పాటైన హైమాస్ లైట్ల వద్ద అక్రమంగా కార్పొరేటర్ వేణు తన పేరిట శిలాఫలకాన్ని ఏర్పాటు చేసుకున్నారని , దీన్ని వెంటనే తొలగించాలని కోరుతూ బిజెపి నాయకులు బండారి ఆంజనేయులు జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. డివిజన్లోని హనుమాన్ టెంపుల్ చౌరస్తాలో ఇటీవల హైమాస్ లైట్లను ఏర్పాటు చేశారని, లోగోడ ఈ ప్రాంతం లో స్థానిక ప్రజలు, కాలనీవాసులు జాతీయ జెండాను ప్రతి ఏటా ఎగరవేస్తున్నారని తెలిపారు. అయితే ఇటీవల స్థానిక డివిజన్ కార్పొరేటర్ వేణు ఏళ్ల తరబడిగా ఉన్న జెండా గద్దెను తొలగించి, తన వ్యక్తిగత ఇమేజ్ కోసం హై మాస్ లైట్ వద్ద కొత్త గద్దె నిర్మాణం చేపట్టారని తెలిపారు. స్థానికప్రజల జెండా గద్దె , మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుచేసిన హైమాస్ లైట్ గద్దెకు కార్పొరేటర్ వేణు ఒక్కరే తన పేరిట శిలాఫలకాన్ని ఏర్పాటు చేసుకున్నారని, ఈ విషయంపై స్థానిక ప్రజలు ప్రశ్నిస్తే దురుసుగా ప్రవర్తిస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని లోగోడకరీంనగర్ మున్సిపల్ కమిషనర్ కి, తదనంతరం జిల్లా కలెక్టర్ కి కూడా ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.

# తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 04 :**



తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం నూతన క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి,అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ లు సంఘం బాధ్యులతో కలిసి శనివారం కలెక్టరేట్ ఆఫీస్ లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంగారెడ్డి,మెదక్ జిల్లా అధ్యక్షులు జట్ల భాస్కర్, చింత బలరాం,జిల్లా అడిట్ అధికారరులు కలెక్టర్ వల్లూరి క్రాంతిక,అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ లకి బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అరిగే శ్రీనివాస్, కోశాధికారి న్యాలం శివకుమార్,ఉపాధ్యక్షులు కొండి రాజు, ప్రచార కార్యదర్శి పుల్లం శ్రీనివాస్,సంయుక్త కార్యదర్శి గోంటాల వెంకటేశం, కార్యనిర్వాక కార్యదర్శిలు ముత్యాల సాయిప్రసాద్,రుమాండ్ల వెంకటేశం, కార్యవర్గ సభ్యులు కోట వరప్రతాప్,కంతి రాఘవేందర్, గుజ్జెటి విజయభాస్కర్లు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి..

- **జ్యోతి పండాల్ ను ప్రశంసించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి..**

**జహీరాబాద్ వెలుతురు జనవరి 04:**



తెలంగాణ రాష్ట్రం చేత గుర్తింపు పొందిన రాష్ట్ర బిసి ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు శ్రీ మతి సావిత్రి భాయ్ పూలే 194 వ జయంతి ఉత్సవాలను హైదరాబాద్ లోని రవీంద్ర భారతి సిటీ కల్చరల్ ఆడిటోరియం లో చాలా ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాలలో విశేషంగా, సామాజిక సేవలందించిన మహిళలకు మాత్రమే ప్రత్యేకంగా మహిళా ప్రతిభ పురస్కార అవార్డ్ ని ప్రదానం చేసి గౌరవించడం జరుగుతుంది. దీనిలో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ప్రాంతం నుండి జ్యోతి పండాల్ ని 5 కేటగిరీస్ లో ఎంపిక చేసి బీసీ మహిళా సంఘం చైర్మన్ మని మంజరి మరియు బీసీ సంగం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మహాత్మా జ్యోతిరావు పూలే మహిళ పురస్కార్ అవార్డు ప్రదానం చేసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, బీసీ సంఘం టీం, మహిళా ప్రతిభ పురస్కార అవార్డ్ కి ఎంపికైన మహిళలు వారి వారి కుటుంబ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.



**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన జ్యోతి పండాల్...**

మహాత్మా జ్యోతిరావు పూలే మహిళ పురస్కార్ అవార్డు అందుకున్న జ్యోతి పండాల్ హైదరాబాద్ పట్టణంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి జ్యోతి పండాల్ ను శాలువాతో సన్మానించి అభినందించారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు.

## ఉచిత ఆరోగ్య సేవలు అందితేనే
# పేద ప్రజలకు ప్రయోజనం

- **ఆదిలాబాద్ శాసనసభ్యుడు పాయల్ శంకర్**

**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 04:**

ఉచిత ఆరోగ్య సేవలు అందితేనే ప్రయోజనం పేద ప్రజలకు ఉచితంగా ఆరోగ్య సేవలందినప్పుడే మేలు జరుగుతుందని ఆదిలాబాద్ శాసనసభ్యుడు పాయల్ శంకర్ అన్నారు సీఎం రిలీఫ్ ఫండ్ 21 చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడారు ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్య సేవలు అందకపోవడంతో కార్పొరేట్ ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తుందని ఆయన అన్నారు వైద్యం కోసం లక్షల్లో ఖర్చవుతుందని ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తులు పెట్టుకుంటే 20 30 వేలు ఇస్తున్నారని ఆయన అన్నారు వైద్య సేవలపై శాసనసభలో ప్రస్తావనకు తెచ్చిన పెంపు లేదని ఆయన అన్నారు పేదలు సంపాదించుకునే ఆదాయంలో సగానికి పైగా వైద్యం కోసమే ఖర్చు చేయాల్సి వస్తుందని ఆయన అన్నారు వైద్యం కోసం ఆస్పత్రిలో చేరిన వారికి పూర్తి సాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని... కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఆకుల ప్రవీణ్, రఘుపతి కృష్ణ యాదవ్ శ్రీనివాస్. రాందాస్ దయాకర్. సంజు. తదితరులు ఉన్నారు



## సంస్థాగత ఎన్నికల పర్వం-2024





**శంకర్పల్లి మండలం వెలుతురు జనవరి 04:**
మండల/మున్సిపల్ అధ్యక్ష ఎన్నిక – అభిప్రాయ సేకరణ శంకర్పల్లి మండలం, చేవెళ్ల అసెంబ్లీ రంగారెడ్డి జిల్లా. శంకర్పల్లి మండల చేవెళ్ల అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ బొక్క బాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైన బొక్క నరసింహారెడ్డి జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి జిల్లా కె ఎస్ రత్నం మాజీ ఏమ్మెల్యే శంకర్పల్లి బిజెపి మండల అధ్యక్షుడు కొరకు ఆరుగురు సభ్యులు పోటీలో నిలుచున్నారు.

## ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా ప్రజలతో సమర్థవంతమైన సంబంధాలు మరియు ధ్యానం గురించి అవగాహన





**రాజేందర్ నగర్ వెలుతురు జనవరి 04:**
ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా బిజెపి పార్టీ కార్యాలయం, ఉప్పరల్లి రాజేందర్ నగర్ డివిజన్ లో, ఆర్ట్ ఆఫ్ లివింగ్ %చీ+ూ% మరియు ప్రపంచ ప్రసిద్ధ సంస్థతో కలిసి బిజెపి నాయకులు మరియు కర్యకర్తల కోసం నిర్వహించడం జరిగింది ప్రజలతో సమర్థవంతమైన సంబంధాలు మరియు ధ్యానం గురించి అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైనటువంటి సువాస్ రెడ్డి వై శ్రీధర్ బొక్క బాల్ రెడ్డి బాబురావుపుస్తకాల వంశీ శ్రీకాంత్ శ్రీనివాస్ రెడ్డి రవి కరుణాకర్ మహేందర్ రెడ్డి విశ్వనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాచాలను కలిసిన బ్రాహ్మణ సంఘం నాయకులు



**హైదరాబాద్ వెలుతురు జనవరి 04:**
హైదరబాద్ లోని రవీంద్రభారతిలో బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలపై చర్చించిన తెలంగాణ రాష్ట్ర ధూప దీప నైవేద్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు దౌల్తాబాద్ వాసుదేవ శర్మ ,రాష్ట్ర కోశాధికారి నందనం హరికిషన్, వనపర్తి జిల్లా అధ్యక్షులు పీవీ లక్ష్మీకాంతాచార్యులు,వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రవీందర్రావు, జిల్లా కార్యదర్శి జోషి శ్రీధర్ ,అశోక్ పులికల్ తదితరులుపాల్గొన్నారు.

## పచ్చిరొట్ట ఎరువుల ప్రోత్సాహానికి సాయం

- **కేంద్రాన్ని కోరిన మంత్రి తుమ్మల**

**హైదరాబాద్,జనవరి4( వెలుతురు):**
పచ్చిరొట్ట ఎరువుల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. అన్ని రాష్ట్రాల వ్యవసాయశాఖ మంత్రులతో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల హాజరయ్యారు. 53,617 మెట్రిక్ టన్నుల సోయా సేకరించినట్లు తుమ్మల వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... వచ్చే ఐదేళ్లలో 4లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ విస్తరణ చేస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ ఫామ్ గెలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని అన్నారు. పసుపు, మిర్చి పంటకు మద్దతు ధర ప్రకటించాలని కోరారు. రైతులకు పరిహారం చెల్లించేలా విత్తన చట్టసవరణ చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. కాగా తెలంగాణ కేబినెట్ సమావేశం శనివారం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ భేటీ అయింది. రైతుభరోసా విధివిధానాలను కేబినెట్ ఖరారు చేసింది. కొత్త రేషన్‌కార్డులు, సమగ్ర కులగణనపై భేటీలో చర్చించారు. భూమిలేని పేదలకు భృతి, సన్నబియ్యం పంపిణీపై చర్చించారు. టూరిజం, క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ, సాగునీటి సంఘాల పునరుద్ధరణపై చర్చించారు.

# పుస్తక పఠనంతోనే సంపూర్ణ జ్ఞానం

**- ఎమ్మెల్యే పాయల్ శంకర్**





**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 04:**
పుస్తక పఠనంతోనే సంపూర్ణ జ్ఞానాన్ని పొందగలుగుతామని ఆదిలాబాద్ శాసనసభ్యుడు పాయల్ శంకర్ అన్నారు రామకృష్ణ సేవా సమితి వివేక జాగృతి ఆధ్వర్యంలో శనివారం లిటిల్ ఫ్లవర్ స్కూల్లో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు మానవ విలువలను పెంపొందించడానికి పుస్తకాలు ప్రేరణ కలిగిస్తాయని ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని ఆయన అన్నారు అనర్గళంగా మాట్లాడి అందరినీ ఆకట్టుకున్న వివేకానందుడు సైతం తనకున్న పుస్తక పటన అలవాటు వల్లనే మంచి విషయాలను మాట్లాడగలిగినట్లు ఆయన చెప్పిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు ఈ మధ్యకాలంలో సెల్ఫోన్ వాడకం పెరిగిపోవడంతో పుస్తకం ప్రాధాన్యత తగ్గిందని ఆయన అన్నారు కానీ పుస్తకంలో చదువుకున్న విషయం ఎప్పటికీ గుర్తుండిపోతుందని అదే కంప్యూటర్ తెరపై చదివిన అంశం కొద్దిసేపు మాత్రమే ఉండి తర్వాత మాయమైపోతుందని ఆయన అన్నారు ఏ విషయం తెలుసుకోవాలన్న గూగుల్ పై ఆధారపడుతున్నారని ఒకవేళ గూగుల్ లేకుంటే ఎలా ఉంటుందో ఊహించండని ఆయన అన్నారు రామకృష్ణ సేవా సమితి మంచి ఆలోచనతో విలువైన పుస్తకబండాగారాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఇలాంటి కార్యక్రమాలను మనమందరం ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు కార్యక్రమంలో బిజెపి నాయకులు మయూర్ చంద్ర ఆదినాథ్ ముకుంద సేవాసమితి నాయకులు లెలిన్ తదితరులు ఉన్నారు

# మునుగోడు నియోజకవర్గంలో ఇటీవల మళ్లీ ఫ్లోరైడ్ జాడలు బయట పడుతున్నాయి

- **నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీటి సరఫరా పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి**
- **వేసవిలో త్రాగునీటి సమస్య రాకుండా చూడాలి**
- **మిషన్ భగీరథ అధికారుల సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



**మునుగోడు వెలుతురు జనవరి 04:**
రాబోయే వేసవి కాలంలో ఎటువంటి తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఎక్కడ కూడా తాగునీటి ఎద్దడి రాకుండా ఇప్పటినుండే ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఇటీవల కాలంలో మునుగోడు నియోజకవర్గం లో మళ్లీ ఫ్లోరైడ్ జాడలు బయటపడుతున్నాయని నాణ్యమైన త్రాగునీరు అందించడానికి ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని అధికారులని ఆదేశించారు... రోజురోజుకు మునిసిపాలిటీలలో పట్టణీకరణ పెరిగిపోతుందని పెరిగిన పట్టణీకరణకు అనుగుణంగా తాగునీటి సరఫరా అందించాలన్నారు... గ్రామీణ ప్రాంతాలలో మిషన్ భగీరథ పథకము తీసుకొచ్చినప్పటికీ ప్రైవేటు ఆర్ ఓ ఆర్ ప్లాంట్ల నుండి ప్రజలు నీటిని కొనుగోలు చేసుకుంటున్నారని గుర్తు చేశారు... మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రాల నుండి గ్రామాలలో ఉన్న ఓవర్ హెడ్ నీటి ట్యాంకుల వరకు నేటి సరఫరా విషయంలో తలెత్తుతున్న సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని... గ్రామాలలోని నీటి ట్యాంకుల నుండి ప్రతి ఇంటికి వెళ్లే అంతర్గత పైపులైన్ల పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు... రాబోయే కాలాన్ని దృష్టిలో పెట్టుకొని సరఫరా చేసే నీటి సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు... గ్రామాలలోని బోరు నీళ్లు మిషన్ భగీరథ నీళ్లు కలవకుండా చర్యలు తీసుకోవాలన్నారు... పంపుల సామర్థ్యం, నీటి సరఫరా సామర్థ్యం పెంచడానికి కావలసిన నిధులను అనుమతులను తాను తీసుకొస్తానని హామీ ఇచ్చారు... రాబోయే కాలంలో ప్రతి ఇంటికి నాణ్యమైన శుద్ధిచేసిన మిషన్ భగీరథ నీటిని అందించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో నల్గొండ జిల్లా ఆర్డబ్ల్యూఎస్ సీఈ వెంకటేశ్వర్లు, యాదాద్రి జిల్లా ఎస్ ఈ కృష్ణయ్య, చౌటుప్పల్ ఈ ఈ లక్ష్మీనారాయణ, భువనగిరి ఈఈ కరుణాకర్, నల్గొండ ఈ ఈ శాంతి కుమారి, డి ఈ లు ఏఈలు పాల్గొన్నారు

# విద్యా వైద్యానికే మా మొదటి ప్రాధాన్యత

- **ప్రతి గ్రామంలో సబ్ సెంటర్ ఊరి మధ్యలో ఉంటే ప్రజలకు అందుబాటులో ఉంటుంది**
- **ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులు ఆర్ఎంపీలను ఆశ్రయించడం వల్ల ఆర్థికంగా నష్టపోతున్నారు**
- **ఈ సంవత్సరం నుండి సబ్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పేషంట్ల సంఖ్య పెరగాలి**
- **బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసింది**
- **ప్రభుత్వ వైద్యం అంటే ప్రజల్లో నమ్మకం పోతుంది ప్రజలకు నమ్మకం కలిగేలా పనిచేయాలి**
- **మీకు కావలసిన అన్ని రకాల సదుపాయాలు మంజూరీలు(శాంక్షన్స్) నేను చూసుకుంటాను**
- **వైద్యశాఖ సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



**మునుగోడు వెలుతురు జనవరి 04:**
విద్యా వైద్యానికి మా మొదటి ప్రాధాన్యత అని మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ఏరియా ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవ అందేలా చూడాలన్నారు గౌరవ మునుగోడు శాసనసభలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తో కలిసి నల్గొండ యాదాద్రి భువనగిరి జిల్లాల వైద్యాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. మునుగోడు నియోజకవర్గంలో ఉన్న ఉన్న 52 ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలను పటిష్టపరిచి ప్రజలకు అందుబాటు లోకి ప్రజా వైద్యాన్ని తీసుకురావాలన్నారు. వీటిని పట్టిష్టపరచ డానికి కావలసిన మౌలిక సదుపాయాలను తాను కల్పిస్తానని.. ప్రజల్లో ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కలిగేలా డాక్టర్లు వైద్యాధికారులు పనిచేయాలన్నారు... మునుగోడు నియోజకవ ర్గ వైద్యాన్ని మునుగోడు మోడల్ వైద్యం గా తీర్చిదిద్దాలని రాష్ట్రమంతా మునుగోడు మోడల్ వైద్యం గురించి చర్చించేలా పనిచేయాలన్నారు. దీనికిగాను నా వైపు నుండి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 52 ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలను పట్టిష్టపరచడంతో పాటు, నారాయణపూర్ నాంపల్లి మునుగోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలుగా అప్గ్రేడ్ చేయడం, చండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏరియా ఆసుపత్రిగా మార్చడం, మర్రిగూడెం చౌటుప్పల్ లో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ని పటిష్ట పరిచే విధంగా అన్ని రకాల అనుమతులు నిధులు తీసుకొస్తామన్నా రు. రాబోయే కాలంలో మునుగోడు మోడల్ వైద్యం గురించి చర్చించుకునేలా ప్రతి ఒక్క వైద్య సిబ్బంది పనిచేయాలన్నారు. ప్రతి నెలలో ఒకసారి వైద్యం పై సమీక్ష చేస్తానని ప్రజా వైద్యం వైపు ప్రజలు మళ్లేలా చూడాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో నల్గొండ డిఎంహెచ్ఓ పుట్ల మధు, యాదాద్రి డిఎంహెచ్ఓ మనోహర్, నల్గొండ డి సి హెచ్ డాక్టర్ మాత్రు, చండూరు డిప్యూటీ డిఎంహెచ్వో కళ్యాణ్ చక్రవర్తి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు పాల్గొన్నారు...

## ఇకపై ప్రతి సోమవారం నగర ప్రజల నుంచి ఫిర్యాదులు

- **బుద్ధభవన్ వేదికగా వినతుల స్వీకరణ**
- **హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక నిర్ణయం**

**హైదరాబాద్,జనవరి4( వెలుతురు):**
ఇకపై ప్రతి సోమవారం నగర ప్రజల నుంచి ఫిర్యాదులు, సలహాలు స్వీకరించాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, తిరిగి 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. ఫిర్యాదు చేసే ముందు పూర్తి ఆధారాలు, వివరాలతో రావాలని రంగనాథ్ సూచించారు.

ఈ విషయంలో ఏవైనా సందేహాలుంటే 040-29565758, 040-29560596 నంబర్లను సంప్రదించాలన్నారు. ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని రంగనాథ్ వెల్లడించారు. ప్రభుత్వ పార్కులు, స్థలాలు, చెరువులకు సంబంధించి ఆక్రమణల పై నేరుగా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించనున్నారు.

ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు ప్రజావాణి నిర్వాహించనున్నారు. ప్రజావాణిలో ఫిర్యాదుకు సంబంధిత ఆధారాలతో రావాలని హైడ్రా కమిషనర్ సూచించింది. మొదటగా వచ్చిన 50 మంది ఫిర్యాదుదారులకు టోకెన్స్ ఇచ్చి.. టోకెన్ ప్రకారం ఫిర్యాదులు స్వీకరిస్తామని కమిషనర్ రంగనాథ్ తెలిపారు.

ఇకపోతే హైదరాబాద్ మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కన్నెర్ర జేశారు. జీహెచ్‌ఎంసీ నోటీసులు, హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా అయ్యప్ప సొసైటీలోని వంద అడుగుల రోడ్డును ఆనుకొని 5 అంతస్తుల భవనాన్ని అక్రమంగా నిర్మిస్తున్నారంటూ హైడ్రాకు స్థానికులు ఫిర్యాదు చేశారు.

దీంతో రంగనాథ్ అక్కడికి వెళ్లి పరిశీలించగా.. 684 గజాల స్థలంలో సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు 5 అంతస్తుల్లో భవనం నిర్మాణంలో ఉంది. జీహెచ్‌ఎంసీ చందానగర్ సర్కిల్ అధికారులు ఇచ్చిన షోకాజు నోటీసులతో పాటు హైకోర్టు ఉత్తర్వులను పరిశీలించారు. అక్రమ కట్టడమని హైకోర్టు నిర్ధరించాక కూడా కోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా భవనాన్ని నిర్మించడాన్ని హైడ్రా కమిషనర్ తీవ్రంగా పరిగణించారు. పూర్తి వివరాలు పరిశీలించాక ఆ భవనంపై చర్యలు తీసుకుంటామని రంగనాథ్ స్పష్టం చేశారు.

హైకోర్టు ఆర్డర్ ఆధారంగా గతేడాది మార్చిలో బిల్డింగ్ కొంతభాగాన్ని జీహెచ్‌ఎంసీ కూల్చేసింది. ఇవేవీ పట్టించుకోకుండా కొనసాగుతున్న ఈ బిల్డింగ్‌ను కూల్చేయాలని హైడ్రా నిర్ణయం తీసుకుంది.

# బెదిరించి టీడీపీ సభ్యత్వాలు నమోదు

- గుడివాడ అమర్నాథ్



**విశాఖపట్నం, జనవరి 4 (వెలుతురు):**
టీటీడీ సభ్యత్వ నమోదుపై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ పలు విమర్శలు గుప్పించారు. ముచ్చెర్ల గ్రామంలో టీడీపీ సభ్యత్వ నమోదుపై అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. బెదిరించి, మభ్యపెట్టి ప్రజల నుంచి టీడీపీ సభ్యత్వాన్ని నమోదు చేశారని వ్యాఖ్యలు చేశారు. ఆ గ్రామంలో టీడీపీ తప్ప వేరేపార్టీలు లేవా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్యత్వంపై దొంగలెక్కలు చెబుతున్నారని అన్నారు. ప్రజలకు తెలియకుండానే వారి ఆధార్ కార్డులు తీసుకుని సభ్యత్వాలు నమోదు చేశారని విమర్శించారు. ముచ్చెర్ల గ్రామంలో వందకు వంద శాతం టీడీపీ సభ్యత్వం నమోదు అనేది పచ్చి అబద్ధం అని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. గ్రామంలో 1400 మంది ప్రజలు టీడీపీ సభ్యత్వం నమోదయిందని చెప్తున్నారని.. కొన్ని చోట్ల బెదిరించి సభ్యత్వం నమోదు చేశారని ఆరోపించారు. ముచ్చెర్ల గ్రామంలో వైఎస్ఆర్సీపీ బలంగా ఉంది..ఈ గ్రామంలో వైసీపీతో పాటు జనసేన, బీజేపీ పార్టీలు లేవా అని ప్రశ్నించారు. ముచ్చర్ల గ్రామంలో సర్పంచ్, ఎంపీటీసీ వైసీపీ గెలుచుకుందన్నారు. సంక్షేమ పథకాలు ఇస్తామని చెప్పి టీడీపీ నేతలు ప్రజలు వద్ద నుంచి ఆధార్ కార్డులు తీసుకొని టీడీపీ సభ్యత్వం నమోదు చేశారని వ్యాఖ్యలు చేశారు. 100 శాతం సభ్యత్వం జరిగిందని మంత్రి లోకేష్ ముచ్చెర్ల గ్రామానికి ఎలా వస్తారని ప్రశ్నించారు. ముచ్చెర్ల గ్రామంలో 600 ఎకరాల భూమిని తెలుగుదేశం పార్టీ నాయకులు కొట్టేసే ప్రయత్నంలో భాగంగా సభ్యత్వంపై దొంగ లెక్కలు చెబుతున్నారంటూ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు టీటీడీ లెటర్ అమ్ముకునే స్థితికి హెూంమంత్రి అనిత పేషి చేరుకుందని విమర్శించారు అమర్నాథ్. సనాతన ధర్మం గురించి మాట్లాడే నాయకులు టీటీడీ లెటర్ గురించి ఏమీ చెపుతారని ప్రశ్నించారు. మంత్రులు నెల వారీగా వసూళ్లు చేస్తున్నారని గుడివాడ అమర్నాథ్ ఆరోపణలు గుప్పించారు.

# కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్ళీ వస్తాయి


- చిన్నచిన్న తప్పిదాలతో అసెంబ్లీ ఎన్నికలకలో ఓడిపోయాం
- ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ఏటీయంగా మారింది
- సిఎం చేతకాని తనం బయపడుతోంది
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ వ్యాఖ్యలు

**హైదరాబాద్,జనవరి4(వెలుతురు):**
కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్ళీ వస్తాయని ..బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అతి విశ్వాసం, చిన్నచిన్న తప్పిదాలతో అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయాం.. అన్నారు. ఏడాది అయినా కేసీఆర్ జపం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రం దివాలా తీసిందని చెప్పే ముఖ్యమంత్రి.. పరిపాలన చేతకాకే మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రికి, మంత్రులకి సత్సంబంధాలు లేవని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ అప్పుల పాలు చేసింని తప్పుడు ప్రచారం చేశారు.. పదేండ్లలలో నాలుగు లక్షల కోట్లు తాము అప్పులు చేస్తే, ఏడాదిలో లక్ష ముప్పై వేల కోట్లు అప్పులు చేశారని తెలిపారు. ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ఏటీయం అయ్యిందని కేటీఆర్ పేర్కొన్నారు. పిచ్చోడి చేతిలో రాయి అయ్యింది తెలంగాణ పరిస్థితని తెలిపారు. తన మీద ఆరు తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపే ప్రయత్నం చేశారు.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై కొట్లాడాలని కేటీఆర్ తెలిపారు. ఈ సంవత్సరంలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేసి కమిటీలు వేసుకుందామన్నారు. ఆరు గ్యారంటీలలో అర గ్యారంటీ అమలు అయ్యిందా అని ప్రశ్నించారు. రెండు లక్షల రుణమాఫీ అమలు.. వందశాతం అమలు అయితే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీలో చెప్పానని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు పరిపాలన చాతనవడం లేదు.. సాతగాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు రెగ్యులేషన్ కోసం ఎదురు చూస్తున్నారు.. నాలుగు లక్షల పెళ్ళిలు అయ్యాయి గానీ కళ్యాణలక్ష్మి ఇవ్వలేదని ఆరోపించారు. 7500 రైతుబంధు కాదు.. 75 పైసలు ఇవ్వలేదని తెలిపారు. రైతు ప్రమాణపత్రం కేసీఆర్ హయంలో అడుగలేదు.. రైతుబంధు ఇచ్చామని కేటీఆర్ చెప్పారు. 12 ధఫాలలో రూ. 80వేల కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు. రైతులని బదనం చేసే కుట్ర జరుగుతుంది.. రైతులని దొంగలాగా చిత్రికరీంచే కుట్ర జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగం, ఐటీ ఉంటే రైతు బంధు కట్ అంటున్నాడని.. సీఎం అంటే కట్టింగ్ సీఎం అయ్యారని విమర్శించారు. మరోవైపు.. కాళేశ్వరంని బదనం చేశారు.. మేడిగడ్డకి పర్రె పడడం కాదు.. రేవంత్ రెడ్డి బుర్రకి పర్రె పడ్డదని దుయ్యబట్టారు. కాళేశ్వరం పగుళ్ళు కాంగ్రెస్ కుట్రనేనని తెలిపారు. కోటిన్నర ఎకరాలకి నీళ్ళు ఇవ్వాల్సి వస్తుంది కాబట్టే కాళేశ్వరంని బాగు చేయడం లేదని కేటీఆర్ పేర్కొన్నారు.

# కేటీఆర్‌పై కావాలనే తప్పుడు కేసులు

- రైతు భరోసా డైవర్టు కోసమే ఏసీబీ కేసు : జగదీశ్‌రెడ్డి

**సూర్యాపేట, జనవరి 4 (వెలుతురు):**
రైతు భరోసాను ఎగ్గొట్టేందుకే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేశారని కాంగ్రెస్ ప్రభుత్వంపై సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు. దేశంలో అతి చెత్త కేసుల్లో మాజీ మంత్రి కేటీఆర్‌పై నమోదైన కేసు తప్ప మరొకటి లేదన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. బడే బాయ్, చోటే బాయ్ కలసి ఏం పనులు చేస్తున్నారో ప్రజలు గమమనిస్తున్నారు. అయినా వీళ్లకు భయపడే ప్రసక్తే లేదన్నారు. ఇచ్చినోడు తెలుసంట.. తీసుకున్నోడు తెలవదంట.. ఇది ఏం కేసో రేవంత్ రెడ్డికే తెలియాలి. తీసుకున్నోడు వచ్చి రేవంత్ రెడ్డిని కలిసిండు కాబట్టి ఆయనపై కేసు లేదు.. ఇందులో మొదటి నేరస్థుడు రేవంత్ రెడ్డి అందులో ఎలాంటి సందేహం లేదని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. రైతు భరోసా ఎగ్గొట్టడానికి, రైతులను పక్కదారి పట్టించేందుకే కేటీఆర్‌పై పెట్టిన కేసును ముందుకు తీసుకువస్తున్నాడని ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. రుణమాఫీ జాబితాను ఫైనాన్స్ సెక్రటరీ సంతకం పెట్టి విడుదల చేయాలి. రుణమాఫీ కోసం రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. కానీ ముఖ్యమంత్రి మాత్రం అందరికీ రుణమాఫీ చేశామని చెబుతుండు.



వరంగల్ డిక్లరేషన్‌లో రైతు రుణమాఫీకి ఎలాంటి నిబంధనలు పెట్టలేదు.. ఇప్పుడు నిబంధనలు పెడుతున్నారు. రుణమాఫీ విషయంలో రూ. 46 వేల కోట్లు అని చెప్పి రూ. 36 వేల కోట్లు కేటాయించి, రూ. 26 వేల కోట్లు క్యాబినెట్లో ఆమోదించి రూ. 18 వేల కోట్లను విడుదల చేసి 12 వేల కోట్లను మాత్రమే మాఫీ చేశారని జగదీశ్ రెడ్డి గుర్తు చేశారు. కేసీఆర్ తెచ్చిన ప్రతి అప్పుకు ఆస్తి ఉందని, సంవత్సర కాలంలో మీరు తెచ్చిన రూ. 1,28,000 కోట్లతో ఎక్కడైనా ఒకచోట ఒక్క ఆస్తి నిర్మాణమైన చేశారా చెప్పాలి.. కొత్త పథకం ఏమైనా ఇచ్చారా చెప్పాలని జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు. ఏ పథకానికి ఒక రూపాయి ఇవ్వకుండా ఢిల్లీకి కొన్ని, మీరు కొన్ని పంచుకొని రాష్ట్ర ప్రజల నెత్తిన అప్పు వేస్తున్నారు. రెండు లక్షల ఉద్యోగాలు అని చెప్పి ఒక ఉద్యోగం ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్న ప్రజాప్రతినిధులను ప్రతి వర్గం నిలదీయాల్సిన అవసరం ఉంది అని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు.

# ఇది 'కోతల' ప్రభుత్వం



- ఎకరాకు 15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి మాట తప్పుతారా?
- అసలు కాంగ్రెస్ రైతులకు అదనంగా చేసిన సాయమేముంది?
- ఎడాదిపాటు ఎగ్గొట్టిన రైతు భరోసా సొమ్ముతో పోలిస్తే ఇంకా రైతులు నష్టపోయినట్లే కదా?
- రుణమాఫీ, రైతు భరోసా సహా రైతులకు ఇచ్చిన హామీల అమలులో అన్నీ కోతలేనా?
- ఆర్థిక పరిస్థితి తెలిసే పుట్టెడు హామీలిచ్చారు కదా?
- ఇందిరమ్మ పాలనంటే ఇంటింటా మోసం చేయడమేనా?
- కేబినెట్ నిర్ణయాలపై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఫైర్....

**హైదరాబాద్ వెలుతురు జనవరి 04:**
"ఇందిరమ్మ ఆత్మీయ భరోసా" పేరుతో రైతులకు ఎకరాకు రూ.12 వేలు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం దుర్మార్గం. దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి రావడం, ఆ తరువాత ప్రజలను దారుణంగా మోసం చెయ్యడం కాంగ్రెస్ డీఎన్ఏ లోనే ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో "కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం" పేరుతో విడుదల చేసిన మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలకు, నేడు ముఖ్యమంత్రి చేసిన ప్రకటనకు పొంతనే లేదు. ప్రతి రైతుకు, కౌలు రైతుకు ఎకరానికి రూ.15 వేలు చొప్పున, వ్యవసాయ కూలీలకు రూ.12 వేల చొప్పున రైతు భరోసా సొమ్ము చెల్లిస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. కానీ నేడు అందుకు భిన్నంగా రూ.12 వేలు మాత్రమే ఇస్తానని ప్రకటించడమంటే రైతులను దగా చేయడమే.
ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. అయినప్పటికీ ఏడాదిపాటు రైతు భరోసా చెల్లించకుండా ఎగ్గొట్టారు. ఆలస్యమైనా ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటారని, గత ఏడాది చెల్లించాల్సిన బకాయి కూడా చెల్లిస్తారని ఆశించిన రైతులకు పూర్తి నిరాశే ఎదురైంది. 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పేరుతో రైతు భరోసా బకాయి చెల్లించకపోగా, ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన రైతు భరోసా హామీకి సైతం తూట్లు పొడిచి ఇందిరమ్మ అభయ హస్తమంటే... భస్మాసుర హస్తమని నిరూపించారు.
నేడు రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలను పరిశీలిస్తే... కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అదనంగా నయాపైసా కూడా సాయం చేయలేదని తేటతెల్లమైంది. ఎందుకంటే ఎగ్గొట్టిన ఏడాది రైతు భరోసా బకాయి మొత్తాన్ని విభజించి ఏటా రెండేసి వేల రూపాయల చొప్పున రాబోయే నాలుగేళ్లకు జోడించి చెల్లించాలనుకుంటున్నారే తప్ప రైతులకు అదనంగా ఒరగబెట్టిందేమీ లేదు. ఇంకా చెప్పాలంటే గతంతో పోలిస్తే కాంగ్రెస్ పాలనలో ఎకరాకు మరో రూ.2 వేల రూపాయలు రైతులు నష్టపోయినట్లయింది.
కౌలు రైతులకు, భూమిలేని వ్యవసాయ కూలీలకు సైతం రైతు భరోసా ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి వ్యవసాయ కూలీలను పూర్తిగా విస్మరించడం అన్యాయం. 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ఎంత మంది రైతులకు ఎంత మొత్తాన్ని చెల్లిస్తారు? అట్లాగే ఎంత మంది కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు రైతు భరోసా సొమ్ము చెల్లిస్తారో ప్రకటించకపోవడం విడ్డూరం. సీఎం ప్రకటనను చూస్తుంటే.... 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పేరుతో రైతు బంధు లబ్దిదారుల సంఖ్యలో భారీగా కోత విధించాలనుకుంటోంది. ఇప్పటికే రుణమాఫీ పేరుతో కోతలు పెట్టారు. అన్ని రకాల వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని, సన్న వడ్లకే బోనస్ ను పరిమితం చేశారు. అది కూడా కొంత మంది రైతులకే బోనస్ చెల్లించారు. 46 లక్షల మంది రైతులకు 'రుణమాఫీ' చెల్లిస్తామని 22 లక్షల మందికిపైగా రైతులకు ఎగ్గొట్టారు. రైతు సంక్షేమ ప్రభుత్వమంటే కోతలు విధించడమేనా? ఇందిరమ్మ పాలనంటే ఇచ్చిన మాట తప్పడమేనా?
100 రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఏడాదిపాటు తూట్లు పొడిచిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండో ఏడాదిలోనైనా వాటిని పూర్తిస్తాయిలో అమలు చేయకపోవడం అన్యాయం. మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు నెలనెల రూ. 2500 రూపాయలు, తులం బంగారం, స్కూటీ ఇస్తామని తెలంగాణ ఆడబిడ్డలను నిండా ముంచారు. వృద్దులు, వితంతవులకు రూ.4 వేల పెన్షన్ ఇస్తామని చెబితే ఏడాదిగా ఎదురుచూస్తున్న అవ్వాతాతల నోట్లో మట్టికొట్టారు. రూ.5 లక్షల భరోసా కార్డు ఇస్తారని ఎదురుచూస్తున్న విద్యార్థులకు ఎగనామం పెట్టారు. నెలానెలా రూ.4 వేల భ్రుతి ఇస్తారని, 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తారని ఎదురు చూస్తున్న నిరుద్యోగులను నడిరోడ్డున పడేశారు. ఇల్లులేని పేదలందరికీ జాగా తోపాటు రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేస్తామని హామీ ఇచ్చి పేదల బతుకులను బజారున పడేశారు.
ఓట్ల కోసం అందరినీ వాడుకుని అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, రైతులకు ఎకరాకు రూ.15 వేల చొప్పున రైతు భరోసా సొమ్ము ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో అతి త్వరలోనే పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి గారి నాయకత్వంలో ఆందోళన కార్యక్రమాలను ఉధ్రుతం చేసి కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచుతాం.

# అన్నదాతలను వంచిస్తున్న ప్రభుత్వాలు !



**న్యూఢిల్లీ,జనవరి3(వెలుతురు):**
వ్యవసాయ సంక్షోభాన్ని అధ్యయనం చేసి, అన్నదాతలను గట్టెక్కించే ప్రయత్నాలు ఏవీ ముందుకు రావడం లేదు. హామీలన్నీ అటకెక్కుతున్నాయి. ఎన్నికల ముందు అన్ని పార్టీలు అన్నదాతల గురించి, వారి సమస్యల గురించి చర్చిస్తారు. అందమైన అబద్దాలను ఇంపుగా చెబుతారు. గద్దెనెక్కాక యధావిధిగా మర్చిపోతున్నారు. అందుకే దేశంలో వ్యవసాయరంగం లాభసాటిగా లేకుండా పోతోంది. రైతులకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కిస్తున్నాయి. మద్దతు ధరల విధానం సక్రమంగా అమలు కావడం లేదు. దగాపడుతున్న అన్నదాతను ఆదుకునే ప్రయత్నాలు కేవలం కంటితుడుపు చర్యగానే ఉన్నాయి. సకాలంలో ఎరువుల అందవు. విత్తనాల కొరత యధావిధిగా ఉండనే ఉంటుంది. ఎరువులు, నకిలీ విత్తనాలు, మార్కెట్లో మోసాలను తట్టుకుని మనకు అన్నం పెడుతున్న రైతన్న విషయంలో ఏ ప్రభుత్వం అయినా న్యాయం చేయడం లేదు. నిలదీస్తే వారిని నిలువరిస్తున్నారు. దేశంలో గత మూడు దశాబ్దాల్లో నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఇటీవల సుప్రీంకోర్టు తనకందిన అధికారిక నివేదిక నుంచి పేర్కొంది. నివేదికలకెక్కని చావులను కూడా పరిగణన లోకి తీసుకుంటే ఈ ఆత్మహత్యల లెక్క ఏడు లక్షలకు పైబడే ఉంటుందని పరిశీలకుల అంచనా. వ్యవసాం ఒక ప్రధాన జీవన రంగంగా సాగుతున్న దేశంలో రైతుల పరిస్థితి ఇంత దుర్భరంగా ఉండడం చాలా బాధాకరం. కేంద్ర ప్రభుత్వం రైతుల కష్టాలను తీర్చకపోగా ఎరువుల ధరలను పెంచి, సహకార వ్యవస్థలను, మార్కెట్టు యార్డులను నిర్వీర్యపర్చి మరిన్ని ఇక్కట్లకు గురి చేస్తోంది. కేంద్రంలోని బిజెపి తాను అమలు చేస్తామని అనేకసార్లు వల్లించిన కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి తదితర 11 డిమాండ్లతో ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల ఆందోళన కొనసాగుతోంది. రైతు నాయకుడు జగ్జిత్‌సింగ్ దల్లేవాల్ నవంబరు 26వ తేదీన నిరాహార దీక్ష చేపట్టి నెలరోజులు గడిచిపోయినా కేంద్రప్రభుత్వ పెద్దల్లో కనీస చలనం లేకపోవటం శోచనీయం. ఎండనక వాననక ఆరుగాలం చెమటోడ్చి కష్టించే అన్నదాతలకు ప్రకృతి వైపరీత్యాలతో ఎదురయ్యే సమస్యలు అన్నీ ఇన్నీ కావు. వాటికి అదనంగా దళారుల మోసాలు, మార్కెట్ ధర పతనాలు, రవాణా భారాలూ చేరి, కష్టాలూ కన్నీళ్లే దిగుబడులుగా వ్యవసాయాన్ని వ్యయభరితంగా మార్చేశాయి. ఈ దుర్భర స్థితి నుంచి రైతును రక్షించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ కష్టాలను మరింత పెంచుతు న్నాయి తప్ప, భరోసాగా నిలవటం లేదు. మోసకారి విధానాలతో అన్నదాతల ఉసురు పోసుకోవటం పాలకులకు పరిపాటిగా మారింది. రైతు దేశానికి వెన్నెముక అంటూ ఉపన్యాసాలు ఊదరగొట్టే ప్రభుత్వాలు ఆ వెన్నెముకను కర్కశంగా విరిచేసే చేతలకు తెగిస్తున్నాయి. చేసిన శ్రమకు, ఉత్పత్తికి కనీసంలో కనీసంగా ఖరీదు కట్టటం అనేది ఒక సాధారణ న్యాయం. కానీ, ఈ సాధారణ న్యాయం దశాబ్దాల తరబడి రైతులకు అందటం లేదు. పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలన్న అంశానికి చట్టబద్ధత కల్పించటం ఇంకా ఎండమావిగానే ఉంది. వ్యవసాయరంగం సంక్షోభం నుంచి బయటపడటానికి గతంలో స్వామినాథన్ కమిషన్ కొన్ని సిఫార్సులు చేసింది. పంటలకు మద్దతు ధరను ఇవ్వాలని, సింగిల్ యూనిట్ ప్రాతిపదికన పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని, రైతులందరికీ బ్యాంకు రుణాలు ఇవ్వాలని, మార్కెట్ సదుపాయాలు పెంచాలని సూచనలు చేసింది. దశాబ్దం క్రితం వరకూ అధికారంలోకి రాక ముందు బిజెపి బలంగా వినిపించిన ఎన్నికల వాగ్దానాల్లో ఇవన్నీ ఉన్నాయి. గద్దెనెక్కాక ఆ హామీలను ఆవలకు విసిరేసి, రైతులకు పంగనామాలు పెట్టే పనికి సమాయత్తమైంది! ఉన్న రాయితీలను తీసేసి, మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి, కార్పొరేట్లకు లాభాలు చేకూర్చే దుస్సాహసానికి ఒడిగట్టింది. వాటిని వెనక్కి తీసుకోవాలని లక్షలాదిమంది రైతులు నెలల తరబడి, ఢిల్లీ సరిహద్దుల్లో చారిత్రాత్మక పోరాటం చేశారు. తప్పని పరిస్థితుల్లో మోడీ క్షమాపణలు చెప్పి, ఆ చట్టాలను రద్దు చేస్తున్నట్టు ప్రకటించినప్పటికీ, ఆ తరువాత ఈ మూడేళ్లలో రైతులను ఉద్ధరించే చర్య ఒక్కటంటే ఒక్కటీ చేపట్టలేదు. ఏడాదికి మూడు విడతలుగా విదిల్చే రూ.6 వేల సహాయాన్నే గొప్ప ఉపకారంగా మోడీ పరివారం చెప్పుకుంటోంది. అలాంటి అరకొర విదిలింపులతో దేశ వ్యవసాయ రంగానికి ఒరిగేది ఏమీ ఉండదు. రైతు సమస్యలపై అధ్యయనం చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఇటీవల విడుదల నివేదిక కూడా దీనినే స్పష్టం చేస్తోంది. కనీస మద్దతు ధరకు గ్యారంటీ, రుణమాఫీ, పిఎం కిసాన్ నిధుల రెట్టింపు, బ్జడెట్లో వ్యవసాయరంగ వాటా పెంపు వంటి ప్రతిపాదనలు చేసింది. మోడీ ప్రభుత్వం తాను చెప్పుకుంటున్నట్టు రైతులకు ఇప్పటికే చాలా మేళ్లు చేసివుంటే– కొత్తగా ఈ ప్రతిపాదనలు ఎందుకు? రైతాంగం పట్ల కత్తి కట్టినట్టు వ్యవహరించే ధోరణికి బిజెపి ప్రభుత్వం ఇకనైనా స్వస్తి పలకాలి. రైతుల న్యాయమైన డిమాండ్లను తక్షణం నెరవేర్చాలి.భూములను కార్పొరేట్లకు కట్టబెట్టే ఉదారవాద ఆర్థిక విధానాలను విడనాడాలి. రైతు నిశ్చింతగా ఉండటానికి, వ్యవసాయ రంగం నిలబడటానికి ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయాలి. వీటి విషయంలో ఖచ్చితమైన నిబంధనలు రావాలి. అప్పనంగా రైతుల న ఉంచి భూములను లాక్కోవడం, వారికి అరకొరగా విదిల్చడం చేస్తున్నారు. మద్దతు ధరలు, ఎరువుల విధానం, మార్కెట్ల బలోపేతం వంటివన్నీ సక్రమంగా జరగాలి. భూములను అప్పనంగా గుంజుకునే విధానం పోవాలి. లాఠీఛార్జీలు చేయడం, వారిని రోడ్డెక్కించే బరితెగింపు పనులు ఇకముందు సాగకుండా చూడాలి. పారిశ్రామిక వేత్తలకు భూములు కావాలంటే బహిరంగ వేలంలో కొనుగోలు చేసుకునేలా కఠిన చట్టాలు తీసుకుని రావాలి. ఇలా చేస్తే తప్ప అన్నదాత మనుగడ సాగదు.

## శంషాబాద్ విమానాశ్రయంలో ఇండిగో విమానం అత్యవసరంగా ల్యాండింగ్




**హైదరాబాద్, జనవరి 4 (వెలుతురు):**
శంషాబాద్ విమానాశ్రయంలో ఇండిగో విమానం అత్యవసరంగా దిగింది. ముంబై నుంచి విశాఖపట్నం వెళ్తున్న ఇండిగో విమానంలో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. గుర్తించిన పైలట్ ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు ఏటీసీ అనుమతి కోరారు. ఎమర్జెన్సీ తీవ్రతను గుర్తించిన ఏటీసీ అధికారులు అత్యవసర ల్యాండింగ్‌కు అనుమతిచ్చారు. దీంతో విమానం సేఫ్‌గా ల్యాండవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. విమానంలో సిబ్బందితోపాటు 144 మంది ప్రయాణిస్తున్నారు. గత నెల 21న శంషాబాద్ విమానాశ్రయంలో ఎయిర్ ఇండియా విమానం అత్యవసరంగా ల్యాండ్ అయిన విషయం తెలిసిందే. చెన్నై నుంచి పుణె వెళ్తున్న ఎయిర్ ఇండియాకు చెందిన విమానం శంషాబాద్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయింది. దట్టమైన పొగమంచు కారణంగా వాతావరణం అనుకూలించకపోవడంతో విమానం సుమారు మూడు గంటల పాటు ఆకాశంలోనే చక్కర్లు కొట్టింది. అనంతరం విమానాన్ని పైలట్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. విమానంలో 180 మంది ప్రయాణిస్తున్నారు.

## 6 నుంచి 8వ తేదీ వరకు చిత్తూరులో సీఎం చంద్రబాబునాయుడు పర్యటన




**అమరావతి, జనవరి 4 (వెలుతురు):**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్తూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు చంద్రబాబు జిల్లా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఈనెల 6 నుంచి 8 వరకు చిత్తూరు జిల్లాలో సీఎం పర్యటన సాగనుంది. పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. అలాగే డ్వాక్రా సంఘాలతో సమావేశంకానున్నారు. పలు ప్రారంభోత్సవాలు, యువతతో సమావేశాలు నిర్వహించనున్నారు సీఎం. ఈనెల 6న మధ్యాహ్నం 12 గంటలకు ద్రవీడియన్ యూనివర్సిటీలో స్వర్ణ కుప్పం విజన్ 2029 కార్యక్రమంలో పాల్గొననున్నారు. ప్రకృతి వ్యవసాయం విజన్‌లను ప్రారంభిస్తారు. అనంతరం స్వర్ణకుప్పం విజన్ 2029 పై చర్చించనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు అగారాం కొత్తపల్లి గ్రామానికి వెళ్లి డ్వాక్రా సంఘాలతో సీఎం మాటామంతి నిర్వహించనున్నారు. 2:30 గంటలకు నడిమూరు గ్రామంలో సౌర విద్యుతీకరణ కార్యక్రమం ప్రారంభం అనంతరం స్థానిక యువతతో ఇష్టాగోష్టిలో పాల్గొటారు. అనంతరం సిగాల పల్లెకు చంద్రబాబు చేరుకుంటారు. సాయంత్రం 5:30 గంటలకు ద్రవీడియన్ యూనివర్సటీ ఆడిటోరియంలో పార్టీ క్యాడర్‌తో సమావేశం అవుతారు. రాత్రి 7:30 గంటలకు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు బస చేయనున్నారు. 7న ఉదయం 10 గంటలకు కుప్పం టీడీపీ ఆఫీసుకు సీఎం చేరుకుంటారు. అక్కడ జన నాయకుడు సెంటర్‌ను సీఎం ప్రారంభిస్తారు. అనంతరం ప్రజల నుంచి అర్జీల స్వీకరించనున్నారు. మధ్యాహ్నం 12:30 గంటలకు కంగుండి గ్రామానికి వెళ్లనున్న సీఎం.. శ్యామన్న విగ్రహన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నారు. మధ్యాహ్నం 1:30 గంటలకు కుప్పం ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌కు చంద్రబాబు వెళ్తారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 4:30 గంటల వరకూ మథర్ డెయిరీ, శ్రీజా మహిళా పాల సేకరణదారుల సంస్థను సీఎం చేతుల మీదుగా ప్రారంభంకానుంది. ఎన్టీఆర్స్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, కాడా కమండ్ కంట్రోల్ రూం, మున్సిపల్ అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం హాజరుకానున్నారు. ఐఐటీ కాన్పూర్‌తో అవగాహన కుదుర్చుకుని కుప్పాన్ని నెట్ జీరో నియోజకవర్గంగా మార్చే ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టనున్నారు. మహిళా శక్తి భవన్‌లో ఏలీప్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకోనున్నారు. సీఈవో బిగ్ బాస్కట్, ఎన్డీడీపీ చైర్మన్‌లతో సమావేశం అవుతారు. సాయంత్రం 4:45 గంటలకు కుప్పంలోని తమ నివాసానికి ముఖ్యమంత్రి చేరుకుంటారు. సాయంత్రం 6 గంటలకు ద్రవీడియన్ యూనివర్సిటీలో అకడమిక్ సెంటర్‌ను ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు..అధికారులతో అక్కడే సమావేశం అవనున్నారు. రాత్రికి కుప్పం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌తో రెండవ రోజు చంద్రబాబు బస చేయనున్నారు. తిరిగి ఎనిమిదివ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తిరిగి అమరావతికి చేరుకోనున్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి చెంపలేసుకొని క్షమాపణ చెప్పాలి : కేటీఆర్

**హైదరాబాద్, జనవరి 4 (వెలుతురు):**
అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి లాంటి వారికి కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ఏం తెలుసునని, కాళేశ్వరం గురించి అవాక్కులు, చవాక్కులు మాట్లాడినందుకు తెలంగాణ ప్రజలకు చెంపలేసుకొని క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరానికి మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసీల నీటి తరలింపునకు జలమండలి ఆమోదం తెలిపింది. ఈ ఆమోదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత విషం చిమ్మినా.. తెలంగాణ దాహం తీరుస్తోంది మన కాళేశ్వరం అని కేటీఆర్ పేర్కొన్నారు. మల్లన్నసాగర్ వద్దని నిరాహార దీక్షలు మీరు చేసినా నేడు మహనగర దాహార్తి తీరుస్తున్న వరప్రదాయిని మల్లన్నసాగర్ అని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనికి రాదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేసినా.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇప్పుడైనా చెంపలేసుకొని తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పు అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు. కాళేశ్వరం కూలిపోయిందని కాకమ్మ కథలు చెప్పావు. లక్ష కోట్ల నష్టం వాటిల్లిందని అబద్ధపు ప్రచారాలు చేశావు.. అధికారం కోసం కాళేశ్వరాన్ని నిందించినా.. నేడు ప్రజల దాహార్తి తీర్చే ఏకైక అస్త్రం కాళేశ్వరం అయిందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# హైడ్రా మరో కీలక నిర్ణయం

- **సమస్యలు పరిష్కరించేందుకు హైడ్రా గ్రీవెన్స్**

**హైదరాబాద్, జనవరి 4 (వెలుతురు):**
హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకుంది. సమస్యలను పరిష్కరించేందుకు హైడ్రా గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేశారు. ఎల్లుండి (జనవరి 6) నుంచి హైడ్రా ప్రధాన కార్యాలయం బుద్ధ భవన్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ తొలిసారిగా ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదు స్వీకరించనున్నారు. ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్న 2:00 గంటల వరకు ఫిర్యాదులను హైడ్రా చీఫ్ స్వీకరించనున్నారు. అలాగే వారం రోజుల్లో హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నారు. సంక్రాంతి నుంచి హైడ్రా పోలీస్ స్టేషన్ అందుబాటులోకి రానుంది. హైడ్రా పీఎస్ ఏర్పాటుపై రేపు (ఆదివారం) అధికారికంగా ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులను 10 రోజుల్లోపు పరిష్కరించేలా నిర్ణయం తీసుకున్నారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల ఫిర్యాదులపై హైడ్రా స్పెషల్ ఫోకస్ పెట్టింది. న్యాయ వివాదాలు లేకుండా పకడ్బందీగా ఫిర్యాదులను పరిష్కరించాలని హైడ్రా నిర్ణయించింది. హైడ్రా మరో ముందడుగు వేసింది. ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించేందుకు హైడ్ర గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేసింది. ఇకపై హైడ్రా గ్రీవెన్స్ ప్రతీ సోమవారం ఉండనున్నట్లు సమాచారం. దీంతో పాటు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హైడ్రా పోలీస్‌స్టేషన్ కూడా సంక్రాంతికి ప్రారంభంకానుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఇకపై హైడ్రాకు సంబంధించిన కార్యకలాపాలు పూర్తిగా కూడా హైడ్రా పోలీస్‌స్టేషన్ ద్వారా నిర్వహించేందుకు వీలుగా హైడ్రా కమిషన్ రంగనాథ్ నిర్ణయం తీసుకున్నారు. సంక్రాంతి నుంచి హైడ్రా పోలీస్‌స్టేషన్ ద్వారా సేవలను అందుబాటులో ఉంచనున్నాయి. ఈ నేపథ్యంలో హైడ్రా గ్రీవెన్స్‌కు సంబంధించి ఫిర్యాదులను స్వీకరించేందుకు అన్ని శాఖల అధికారులు గ్రీవెన్స్‌లో పాల్గొననున్నారు. బుద్ధభవన్‌లో జరుగనున్న ఈ గ్రీవెన్స్‌లో ముఖ్యంగా నాలాలు, చెరువులు, ఇతర ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదులు ఏవి వచ్చినా సరే న్యాయపరంగా ఇబ్బందులు కాకుంగా వారం నుంచి పది రోజుల్లోపు ఫిర్యాదుదారులు ఇచ్చిన కంప్లైంట్‌లను క్లియర్ చేసే విధంగా హైడ్రా ఓ ప్రణాళికను రూపొందించినట్లు తెలుస్తోంది. గత నెలలోనే హైడ్రా గ్రీవెన్స్ ప్రారంభంకావాల్సి ఉంది. కొంత ఆలస్యమైనప్పటికీ కూడా హైడ్రా గ్రీవెన్స్‌తో పాటు హైడ్రా పోలీస్‌స్టేషన్ అందుబాటులోకి రానుంది. డీఎస్పీ స్థాయి అధికారి, ఎస్పీ స్థాయి అధికారితో పాటు సీఐలు, ఎస్ఐలు కూడా హైడ్రా పోలీస్‌స్టేషన్‌లో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండనున్నారు. చెరువుల ఆక్రమణలు, నాలాల కబ్జాలు, కుంటల కబ్జాలపై ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా తక్షణమే పరిష్కరించాలని హైడ్రా నిర్ణయించింది. హైడ్రా ఏర్పాటు అయినప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు ఐదువేలకు పైగా ఫిర్యాదు వచ్చాయి. ఇందులో అత్యధికంగా నగర శివారుల ప్రాంతాలైన మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్‌ల నుంచి ఎక్కువగా వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాలకు సంబంధించి స్థానిక ఎమ్మార్వోలు, రెవెన్యూ సిబ్బంది గ్రీవెన్స్‌లో పాల్గొనే అవకాశం ఉంది. వారు హాజరుకానిపక్షంలో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమాచారం ఇవ్వనున్నారు. మరోవైపు ఆక్రమణలపై హైడ్రా మరింత దూకుడుగా ముందుకు పోతోంది. ఇటీవల కాలంలో ఖాజాగూడ, మల్కాజ్‌గిరిలో ఆక్రమణలను హైడ్రా కూల్చివేసింది. హైడ్రా వద్దకు వస్తే తప్పకుండా సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఫిర్యాదుదారుడు అనుకోవాలనే ఉద్దేశంతో హైడ్రా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది.




# వ్యవసాయంలో యాంత్రీకరణ అవసరం

- **వ్యవసాయ మంత్రి అచ్చెనాయుడు**

**గుంటూరు, జనవరి 4 (వెలుతురు):**
వ్యవసాయంలో యాంత్రికరణ అవసరమని వ్యవసాయ మంత్రి అచ్చెనాయుడు అన్నారు. గుంటూరు విజ్ఞాన్ యూనివర్శిటీలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో మంత్రి అచ్చెన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. వ్యవసాయంపై కనీస దృష్టి పెట్టలేదన్నారు. కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని.. యాంత్రికరణను ప్రోత్సాహిస్తామని వెల్లడించారు. డ్రోన్ టెక్నాలజీని వ్యవసాయ రంగంలో ప్రవేశపెడతామని తెలిపారు. వ్యవసాయంలో భూసార పరీక్షలు అవసరమన్నారు. భూసార పరీక్షలకు కూడా ఆధునిక టెక్నాలజీ వచ్చిందని.. సేంద్రీయ వ్యవసాయ ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. సేంద్రీయ వ్యవసాయం ప్రకృతి విపత్తులను తట్టుకుంటుందన్నారు. సేంద్రీయ పద్ధతిలో పండించిన కూరగాయలకు మంచి డిమాండ్ ఉందని. వ్యవసాయ పనిముట్లను సబ్సిడీలో రైతులకు అందిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.



విజ్ఞాన్ యూనివర్శిటీ వ్యవసాయాన్ని ప్రోత్సాహిస్తోందని నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణ దేవరాయులు అన్నారు. రైతులకు ఉపయోగపడేలా విద్యార్థులను ప్రోత్సాహిస్తున్నామని తెలిపారు. వ్యవసాయలో యాంత్రికరణ అవసరమన్నారు. సాంకేతికతను జోడించి వ్యవసాయ ఖర్చులు తగ్గించుకోవాలని సూచించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కవ లాభాలు వచ్చేలా వ్యవసాయం చేయాలని అన్నారు. నూతన విధానాలతో వ్యవసాయ సాగు చేయాలని ఎంపీ శ్రీకృష్ణ దేవరాయల సూచనలు చేశారు. కాగా.. గుంటూరు జిల్లా విజ్ఞాన్ యూనివర్శిటీలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో భాగంగా అభ్యుదయ రైతులకు పురస్కారాలు ప్రధానం చేశారు. రైతు నేస్తం పౌండేషన్ – విజ్ఞాన్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో పురస్కారాలు అందజేశారు. మొత్తం 250 మంది రైతులకు పురస్కారాలు వరించాయి. మంత్రి అచ్చెన్నాయుడు చేతుల మీదుగా రైతులకు పురస్కారాలు ప్రదానం చేశారు. ఈ వేడుకల్లో మంత్రి అచ్చెన్నాయుడితో పాటు ఎంపీ శ్రీకృష్ణ దేవరాయులు, విజ్ఞాన్ విద్యా సంస్థల ఛైర్మన్ లావు రత్తయ్య , రైతు నేస్తం పౌండేషన్ ఛైర్మన్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం" పథకాన్ని ప్రారంభించిన మంత్రి లోకేశ్

**అమరావతి, జనవరి 4 (వెలుతురు):**
విజయవాడ పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం" పథకాన్ని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. ముందుగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పాయకాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన మంత్రి లోకేశ్.. తరగతి గదులు, కెమిస్ట్రీ ల్యాబ్ పరిశీలించారు. అనంతరం క్లాస్ రూముల్లో విద్యార్థినిలతో కాసేపు ముచ్చటించారు. రాష్ట్రవ్యాప్తంగా 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుకుంటున్న 1,48,419 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు భోజనం అందించాలని చంద్రబాబు సర్కార్ నిర్ణయించింది. ఈ మేరకు నేటి నుంచి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసేందుకు శ్రీకారం చుట్టారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రభుత్వ కళాశాలల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారు. అయితే డొక్కా సీతక్క మధ్యాహ్న భోజన పథకం ప్రారంభోత్సవం సందర్భంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థినిలతో మంత్రి లోకేశ్ ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. "విద్యార్థులకు ఇంటర్మీడియట్ ఎంతో కీలకమైన దశ అన్నారు. మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు ఇప్పటి నుంచే దూరంగా ఉండటం అలవాటు చేసుకోవాలని సూచించారు. డ్రగ్స్ వాతావరణం మీ పరిసరాల్లో ఎక్కడ కనిపించినా వెంటనే ప్రభుత్వాన్ని అప్రమత్తం చేయాలని కోరారు. ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థలను అభివృద్ధి చేస్తున్నామన్నారు.



మీరంతా బాగా చదువుకుని మంచి ఫలితాలు సాధించాలన్నారు. రానున్న రోజుల్లో విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెచ్చే దిశగా కృషి చేస్తున్నామని చెప్పారు. మీలో ఒక్కడిగా నన్నూ భావించి ఏం చేస్తే బాగుంటుందో సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని" చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 475 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నేడు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నారు. దీని కోసం ఈ ఏడాదికి రూ. 29.39 కోట్లు విడుదల చేయగా.. వచ్చే ఆర్థిక సంవత్సరానికి మరో రూ. 85.84 కోట్ల నిధులు కేటాయించారు. విద్యార్థులను చదువు వైపు మరింతగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. 2014–19 మధ్య అప్పటి టీడీపీ ప్రభుత్వం ఇంటర్ విద్యార్థులకు భోజనం అందించింది. అయితే ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ దాన్ని రద్దు చేసింది. అమ్మఒడి ఇస్తున్నామనే వంకతో వారికి భోజనం దూరం చేసింది. అయితే నారా లోకేశ్ యువగళం పాదయాత్రలో అనేక మంది విద్యార్థులు తమకు మళ్లీ ఈ పథకాన్ని అమలు చేయాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు హామీ ఇచ్చిన లోకేశ్ అధికారంలోకి రాగానే పథకం అమలుకు జీవో జారీ అయ్యేలా కృషి చేశారు.

## వామన అవతారంలో భద్రాద్రి రాముడు

**భద్రాచలం,జనవరి 4 (వెలుతురు):**
భద్రాచలంలోని రాములవారి ఆయంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సీతారామచంద్ర స్వామివారు రోజుకో అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఐదో రోజైన శనివారం వామన అవతారంలో సీతారాములు దర్శనమిచ్చారు. మధ్యాహ్నం మహానివేదన అనంతరం తిరువీధి సేవ నిర్వహించారు. కోలాట నృత్యాలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో స్వామివారిని ఊరేగించారు. ఈ నేపథ్యంలో స్వామివారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 9న గోదావరిలో తెప్పోత్సవం వైభవంగా నిర్వహించారు. జనవరి 10న వైకుంఠ ద్వారం ద్వారా సీతారామచంద్ర స్వామి దర్శనమిస్తారు. దీంతో ఈ నెల 10వ తేదీ వరకు ఆలయంలో నిత్య కల్యాణాలను అధికారులు నిలిపివేశారు. కాగా, నాలుగో రోజైన శుక్రవారం



నరసింహావతారంలో రామయ్య దర్శనమిచ్చారు. తొలుత స్వామివారిని ఆలయంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేసిన తర్వాత నిత్యకల్యాణ మండపానికి తీసుకొచ్చారు. అక్కడ పూజాధికాలు నిర్వహించిన అనంతరం వేద పండితులు స్వామివారికి వేద విన్నపాలు సమర్పించారు. తర్వాత మిథిలా స్టేడియానికి మేళతాళాల నడుమ ఊరేగింపుగా తీసుకొచ్చారు.

# నాకు మీ సపోర్టు కావాలి

## - అగ్ర నిర్మాత నాగవంశీ



టాలీవుడ్ అగ్ర నిర్మాత నాగవంశీ అభిమానులను ఉద్దేశించి ఆసక్తికర పోస్ట్ పెట్టాడు. ఇది మన అందరి సినిమా. నాకు మీ అందరి సపోర్ట్ చాలా అవసరం ఎక్స్ వేదికగా అభిమానులను రిక్వెస్ట్ చేస్తున్నాడు. వివరాల్లోకి వెళితే.. ఆయన నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్ . నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. వాల్తేరు వీరయ్యతో 2023లో బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అయితే ఈ సినిమా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రబృందం. ఇదిలావుంటే ఈ సినిమాలోని దబిడి దిబిడి సాంగ్‌పై నెట్టింటా ట్రోల్స్ వస్తున్న విషయం తెలిసిందే. దీంతో మూవీపై కూడా నెగిటివ్ ట్రెండ్ చేస్తున్నారు నెటిజన్లు. మరోవైపు ఎన్టీఆర్ ఫ్యాన్స్ కూడా ఈ సినిమాపై ఆసక్తి చూపించట్లేదు. ఇప్పటికే నందమూరి ఫ్యామిలీలో ఉన్న గొడవలతో బాలకృష్ణ, తారక్ దూరంగా ఉంటూ వస్తున్నారు. రీసెంట్‌గా దేవర సినిమా అప్పుడు కూడా బాలకృష్ణ ఎటువంటి రెస్పాన్స్ ఇవ్వకపోవడంతో ఈ వివాదం మరింత ముదిరింది. దీంతో బాలకృష్ణ డాకు మాహరాజ్‌ని టార్గెట్ చేస్తున్నారు తారక్ ఫ్యాన్స్. అయితే ఈ వివాదం ముదురుతున్న నేపథ్యంలో మూవీకి సంబంధించి ఆసక్తికర పోస్ట్ పెట్టాడు నిర్మాత నాగ వంశీ. ఇది మన అందరి సినిమా. నాకు మీ అందరి సపోర్ట్ చాలా అవసరం. అందరం ప్రశాంతంగా ఉండి మన సినిమా అతి పెద్ద బ్లాక్ బస్టర్ సక్సెస్ అవ్వటానికి ప్రయత్నిద్దాం. ప్రేమతో మీ నాగవంశీ అంటూ రాసుకోచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ట్వీట్ వైరల్‌గా మారింది.

# శ్రీవారిని దర్శించుకున్న జాన్వీకపూర్

## - లడ్డూ తింటున్న ఫొటోలు వైరల్



అలనాటి అందాల తార శ్రీదేవి తనయ, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్‌కు దైవభక్తి ఎక్కువన్న విషయం తెలిసిందే. ఖాళీ సమయం దొరుకుతే చాలు తిరుమలలో వాలిపోతుంటుంది. ముఖ్యంగా పుట్టినరోజు, సినిమా రిలీజ్‌లు, పండుగలు వంటి ప్రత్యేక సందర్భాల్లో వెంకన్న ఆశీస్సుల కోసం తిరుమల కొండకు వెళ్తుంటుంది. స్నేహితులు, బంధువులతో కలిసి ఏడుకొండలవాడిని దర్శించుకుంటుంది. తాజాగా ఇవాళ కూడా జాన్వీ వెంకన్నను దర్శించుకుంది. కొత్త ఏడాది సందర్భంగా స్నేహితుడు శిఖర్ పహారియాతో కలిసి శనివారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో శ్రీవారి సేవలో పాల్గొంది. ఆలయానికి చేరుకున్న జాన్వీ కపూర్‌కు తితిదే అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామివారి దర్శనం సందర్భంగా జాన్వీ కపూర్ సంప్రదాయ లంగాఓనీలో ఎంతో అందంగా కనిపించింది. తిరుమల విజిట్‌కు సంబంధించిన ఫొటోలను జాన్వీ తన ఇన్‌స్టా ఖాతాలో షేర్ చేసింది. అందులో తిరుమల లడ్డూను తింటున్న ఫొటో ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి.

# ఎటెళ్లాలో అర్థం కాక...

## - రుక్మిణి వసంత్

కథానాయిక రుక్మిణి వసంత్‌కు సంబంధించిన ఆసక్తికరమైన వార్త ఒకటి శాండిల్‌వుడ్‌లో బాగా హల్‌చల్ చేస్తున్నది. వివరాల్లో కెళ్తే.. ఈ ముద్దుగుమ్మ ఇటీవలే ఎన్టీఆర్-ప్రశాంత్‌నీల్ సినిమాకు సంబంధించిన అగ్రిమెంట్‌లో సంతకం చేసింది. తమ సినిమా పూర్తయ్యేంతవరకు మరో సినిమా చేయకూడదని ఒప్పందం సారాంశం. ఇదిలావుంటే.. దీనికంటే ముందే ‘కాంతార-2’కు కూడా సైన్ చేసింది. ఈ సినిమా అయ్యేంతవరకూ మరో సినిమా చేయకూడదని రిషబ్‌శెట్టి ఒప్పందం. దానిక్కూడా ఓకే అనేసి, అడ్వాన్స్ అందుకుంది. ఈ రెండు సినిమాలకే కాక, చిన్నాచితకా సినిమాలక్కూడా ఓకే చెప్పిందట. ఈ సినిమాలన్నీ ఈ ఏడాదే షూటింగ్స్ జరుపుకోనున్నాయి. దాంతో తీసుకున్న డబ్బుల్ని వెనక్కి ఇవ్వలేక, ఎటెళ్లాలో అర్థం కాక, బోనులో చిక్కుకున్న ఎలుకలా ఉక్కిరిబిక్కిరి అవుతున్నదట ఈ అందాల భామ. ఓ ప్లానింగ్ లేకుండా అగ్రిమెంట్లపై సంతకాలు చేసినందుకు అటు ప్రశాంత్‌నీల్, ఇటు రిషబ్‌శెట్టి ఈ ముద్దుగుమ్మపై కోపంగా ఉన్నారట. మరి ఈ సమస్యల నుంచి రుక్మిణి ఎలా బయటపడుతుందో చూడాలి. ప్రస్తుతం ఈ వార్త కర్ణాటక సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నది.



# ఆ క్యారెక్టర్‌లో జీవించాలన్నది నా డ్రీమ్

## - మీనాక్షి చౌదరి

‘పోలీస్ క్యారెక్టర్‌లో నటించాలన్నది నా డ్రీమ్. ఎప్పటి నుంచో అవకాశం కోసం ఎదురుచూస్తున్నా. కెరీర్ ఆరంభంలోనే ఇలాంటి పాత్ర లభించడం ఆనందంగా ఉంది’ అని చెప్పింది మీనాక్షి చౌదరి. అనతికాలంలోనే తెలుగు అగ్ర కథానాయికల్లో ఒకరిగా గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ నటించిన తాజా చిత్రం ‘సంక్రాంతికి వస్తున్నాం’. వెంకటేష్ కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో దిల్ రాజు నిర్మించిన ఈ సినిమా ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకొస్తున్నది. ఈ సందర్భంగా శుక్రవారం మీనాక్షి చౌదరి పాత్రికేయులతో మాట్లాడింది. తాను ఇప్పటివరకు కామెడీ జోనర్ సినిమా చేయలేదని, తొలిసారి ఈ తరహా పాత్రలో నటించడం కొత్త అనుభూతినిచ్చిందని తెలిపింది. ఇందులో తాను యాక్షన్ సీక్వెన్స్ కూడా చేశానని, ఆ ఎపిసోడ్స్‌ను ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తారని చెప్పింది. ‘పోలీస్ పాత్ర కోసం ఎలాంటి రిఫరెన్స్ తీసుకోలేదు. మా నాన్న ఆర్మీ ఆఫీసర్ కాబట్టి వారి బాడీ లాంగ్వేజ్, మేనరిజమ్స్ మీద అవగాహన ఉంది. నేను కూడా లేడీ పోలీసుల తాలూకు కొన్ని విషయాలను సేకరించాను’ అని చెప్పింది. వెంకటేష్ వంటి సీనియర్ నటుడితో కలిసి నటించడం ఆనందంగా ఉందని, ఆయన ఎప్పుడూ ప్రశాంతగా కనిపిస్తారని, కామెడీ టైమింగ్ అద్భుతంగా ఉంటుందని మీనాక్షి చౌదరి పేర్కొంది. గత ఏడాది సంక్రాంతికి ‘గుంటూరు కారం’తో ప్రేక్షకుల్ని పలకరించానని, ఈ ఏడాది ‘సంక్రాంతికి వస్తున్నాం’లో భాగమయ్యానని, ఈ పండగ తనకు కలిసొచ్చిందని ఆనందం వ్యక్తం చేసింది. ప్రస్తుతం నవీన్ పొలిశెట్టితో ఓ సినిమా చేస్తున్నానని, మరో రెండు చిత్రాలను త్వరలో ప్రకటిస్తానని మీనాక్షి చౌదరి తెలిపింది.




# టీవీలో నాన్నను ఎగ్జైట్ అయిన క్లీంకార



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఉపాసన దంపతుల గారలపట్టి క్లీంకార తన నాన్నని తొలిసారి టీవీలో చూసి ఎగ్జైట్ అయ్యింది. ఈ విషయాన్ని ఉపాసన ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. రామ్ చరణ్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో నటించిన ఆస్కార్ విన్నింగ్ చిత్రం ఆర్‌ఆర్‌ఆర్. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా మేకింగ్‌కి సంబంధించి రీసెంట్‌గా డాక్యుమెంటరీ రూపంలో తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఆర్‌ఆర్‌ఆర్: బిహైండ్ బియాండ్ అంటూ ఈ డాక్యుమెంటరీ రాగా.. ప్రస్తుతం ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే ఈ డాక్యుమెంటరీని చూస్తున్న ఉపాసన అందులో రామ్ చరణ్ రావడంతో అక్కడే ఉన్న క్లీంకారను ఎవరని అడుగుతుంది. తొలిసారి నాన్నని టీవీలో చూడడంతో ఎగ్జైట్ అయ్యింది క్లీంకార. రామ్ చరణ్ నీ గురించి చాలా గర్వంగా ఉంది. గేమ్ చేంజర్ కోసం క్లీంకారతో పాటు మేము ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం అంటూ ఉపాసన రాసుకోచ్చింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

# బ్రిటీష్ అవార్డులకు భారతీయ సినిమా




భారతీయ దర్శకురాలు పాయల్ కపాడియా దర్శకత్వంలో వచ్చిన ‘ఆల్ వి ఇమేజిన్ యాజ్ లైట్’ చిత్రం ఇప్పటికే పలు అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్స్‌లో సత్తాచాటిన విషయం తెలిసిందే. ఇప్పటికే కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌తో పాటు గోల్డెన్ గ్లోబ్స్ పురస్కారాలకు నామినేట్ అయిన ఈ చిత్రం తాజాగా బాఫ్టా (బ్రిటిష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్) అవార్డులలో కూడా సత్తా చాటింది. బాఫ్టా 2025లో ఉత్తమ దర్శకుడి విభాగంతో పాటు బెస్ట్ ఒరిజినల్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ ఫిల్మ్ నాట్ ఇన్ ఇంగ్లీష్ విభాగాల్లో ఈ చిత్రం నామినేట్ అయ్యింది. ఈ విషయాన్ని బాఫ్టా అధికారికంగా ప్రకటించింది. విజేతల జాబితాను ఈ నెల 15న వెల్లడించనున్నారు అకాడమీ నిర్వహాకులు. ముంబయి నర్సింగ్ హోమ్‌లో పనిచేసే కేరళకు చెందిన ఇద్దరు నర్సుల కథ ఆధారంగా వచ్చిన ఈ చిత్రం గతేడాది జరిగిన ప్రతిష్ఠాత్మక 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్ఠాత్మక గ్రాండ్ ప్రిక్స్ అవార్డును గెలుచుకుంది. మరోవైపు ఈ సినిమాను చూసిన అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ప్రశంసలు కురిపించాడు. మరోవైపు ఈ చిత్రం డిస్నీ ం హాట్ స్టార్ వేదికగా ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది.

# హృతిక్ సినిమాలో జూనియర్ ఎన్టీఆర్..!



ఎన్టీఆర్ ప్రస్తుతం బాలీవుడ్‌లో ‘వార్ 2’ చేస్తున్న విషయం తెలిసిందే. హృతిక్ రోషన్‌తో కలిసి ఆయన నటిస్తున్న ఈ చిత్రాన్ని అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో యష్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్నది. ఇదిలావుంటే.. ఈ సినిమాపై బీటౌన్‌లో ఆసక్తికరమైన ఓ వార్త చక్కర్లు కొడుతున్నది. వివరాల్లోకెళ్తే.. ఈ సినిమాలో తారక్ ద్విపాత్రాభినయం చేస్తున్నారట. ఎన్టీఆర్ రెండు పాత్రలూ ఒకదానితో ఒకటి పోరాడతాయని తెలుస్తున్నది. ఈ కథలో ఇదే హైలైట్ అని సమాచారం. కథ రీత్యా ఇందులో హృతిక్ కంటే ఎన్టీఆర్‌కే ఎక్కువ ప్రాధానత్య ఉంటుందని బాలీవుడ్ కోడై కూస్తున్నది. అయితే.. బాలీవుడ్ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమాలో తమ హీరోని తక్కువ చేసుకోవడం జరిగే పనికాదని, అలాగని తెలుగు రాష్ట్రాల్లో తారక్ వల్ల వచ్చే భారీ బిజినెస్‌ని కూడా తక్కువ అంచనా వేయకూడదని బాలీవుడ్ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఇందులో నిజానిజాలు తెలియాలంటే ఈ ఏడాది ఆగస్ట్ 14 దాకా ఆగాల్సిందే.

# త్రివిక్రమ్‌తో తరువాత ఆ దర్శకుడితో అల్లుఅర్జున్..?



పుష్ప-2’తో బాక్సాఫీస్ రికార్డులన్నింటినీ చెడుగుడు ఆడేశాడు బన్నీ. త్రివిక్రమ్‌తో చేయబోయే ఆయన నెక్ట్స్ సినిమాపై అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. ఈ ఏడాది మిడిల్‌లో ఈ సినిమా మొదలు కానున్నదని చిత్ర నిర్మాత సూర్యదేవర నాగవంశీ ప్రకటించారు. ఇదిలావుంటే.. ఈ సినిమా తర్వాత మరో సినిమాను కూడా ఓకే చేసే పనిలో ఉన్నారు అల్లు అర్జున్. ఇటీవలే దర్శకుడు కొరటాల శివ.. బన్నీని కలిసి ఓ కథ వినిపించారని విశ్వసనీయ సమాచారం. త్రివిక్రమ్‌తో చేయబోయే సినిమా వచ్చే ఏడాది చివర్లో విడుదల అంటున్నారు. ఇక కొరటాలకు ‘దేవర-2’ ఉండనే ఉంది. ఈ రెండు సినిమాలు పూర్తవ్వగానే ఈ నయా ప్రాజెక్ట్ పట్టాలెక్కుతుందని సమాచారం. మరి బన్నీ కోసం కొరటాల ఎలాంటి కథను తయారు చేశారో, ఈ సినిమా నిర్మించేదెవరో.. తదితర విషయాలు తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.

## తిప్పర్తిలో రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



**నల్లగొండ, జనవరి 4 ( వెలుతురు):**
నల్లగొండ జిల్లా తిప్పర్తి మండల కేంద్రంలో శనివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే చనిపోయారు. మిర్యాలగూడెం మండలం దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన గందం శ్రీనివాస్ (33) నల్గొండ నుంచి మిర్యాలగూడ వైపు వెళ్తుండగా, అదే వైపు నుంచి వస్తున్న కారు మిర్యాలగూడ వైపు అతివేగంగా వెళతూ వెనుక నుంచి బైక్‌ను ఢీ కొట్టింది. అనంతరం కారు రోడ్డు పక్కన ఉన్న ఒక చెట్టును ఢీ కొట్టి ఆగిపోయింది. కారు నుజ్జునుజ్జు కాగా ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న శ్రీనివాస్ కొద్ది దూరంలో ఎగిరిపడి చనిపోయారు. కారులో ఉన్న మరో మహిళ సైతం కారులో నుంచి ఎగిరి పక్కనే ఉన్న పొలాల్లో పడి స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయారు. కారులోని మరో ఇద్దరికి సీరియస్‌గా ఉండటంతో, చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

## చీటింగ్ అంటేనే కాంగ్రెస్
### - ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**హైదరాబాద్, జనవరి 4 ( వెలుతురు):**
కాంగ్రెస్ అంటేనే చీటింగ్ అని బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పునాదులే మోసం మీద నిర్మించబడ్డాయని విమర్శించారు. ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అర్ధ శతాబ్దం పాటు కాంగ్రెస్ పార్టీనే పాలించిందని గుర్తు చేశారు. కానీ పేదలకు చేసిందేమీ లేదని అన్నారు. ప్రతి దినం గడిచేందుకు పేదలు ప్రభుత్వాలపై ఆధారపడుతూనే ఉన్నారన్నారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్లను కూడా కాంగ్రెస్ మోసం చేసిందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలో పాటు మైనార్టీలకు అనేక మోసపూరిత హామీలిచ్చిందని, ఈ వర్గాలను ప్రయోజకులుగా తీర్చిదిద్దలేదన్నారు. ప్రతి స్కామ్‌లో కాంగ్రెస్ హస్తం ఉంటుందని ఎద్దేవా చేశారు. అమృత్ గేట్ నుంచి కోల్ గేట్ వరకు అన్ని కుంభకోణాలే. ఈ స్కామ్‌లకు పాల్పడింది అగ్రవర్ణ ధనికులే కాదా అని ప్రశ్నించారు. కుంభకోణాలు చేసేందుకు నిరుపేదలను ఉపయోగించుకున్నారన్నారు. అంబేద్కర్, జగ్జీవన్ రామ్, బీపీ మండల్, పీవీ నరసింహారావు, వీపీ సింగ్, షెల్జా, కాకా కాల్కేకర్‌తో పాటు జస్టిస్ మురళీధర్ రావు లాంటి వారిని మోసం చేసింది కాంగ్రెస్ పార్టీనే.. ఈ జాబితాలో ఇంకా ఎంతో మంది ఉన్నారన్నారు. ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. నేటి బీజేపీని సృష్టించడం వెనుకాల కాంగ్రెస్ పార్టీ నేతలే ఉన్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు.

## ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమలో భారీ పేలుడు

- **పేలుడు ధాటికి ఒకరు మృతి... ఏడుగురికి తీవ్ర గాయాలు**



**యాదాద్రి భువనగిరి, జనవరి 4 ( వెలుతురు):**
యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట మండలంలో శనివారం ఉదయం భారీ పేలుడు సంభవించింది. పెద్దకందుకూరులో ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమలో సంభవించిన పేలుడు ధాటికి ఒకరు మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. మరో ఆరుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుడిని బచ్చన్నపేట్ గ్రామానికి చెందిన ఎం కనకయ్యగా గుర్తించారు. పరిస్థితి విషమంగా ఉన్న ప్రకాశ్‌ను మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. మిగతా కార్మికులను చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. ఎమర్జెన్సీ సైరన్‌తో పరిశ్రమ యాజమాన్యం కార్మికులను అప్రమత్తం చేసింది. దీంతో భయంతో కార్మికులు బయటకు పరుగులు తీశారు. బాధితుల కుటుంబాలు పరిశ్రమ వద్దకు చేరుకున్నారు. వారు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పేలుడుకు గల కారణాలు తెలియాల్సి ఉంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ప్రజాప్రతినిధుల క్వార్టర్లకు నోటీసులు

**హైదరాబాద్, జనవరి 4 ( వెలుతురు):**
ఆదర్శనగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న ప్రజాప్రతినిధులకు తెలంగాణ అసెంబ్లీ అధికారులు నోటీసులు ఇచ్చారు. క్వార్టర్స్ ఖాళీ చేయాలంటూ నోటీసులు జారీ చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలకు హైదర్‌గూడలోని కొత్త క్వార్టర్స్ కేటాయిస్తామని అధికారులు వెల్లడించారు. ఇప్పుడున్న క్వార్టర్స్ ప్రాంతంలో కాన్స్టిట్యూషనల్ క్లబ్ నిర్మించబోతున్నట్లు, అందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ , మాజీ ఎంపీ అంజనీ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా అన్ని క్వార్టర్స్‌కు నోటీసులు ఇచ్చారు. ఎమ్మెల్యేలు, ఎంపీలతోపాటు క్వార్టర్స్‌లో ఉన్న పలు షాపులకు సైతం అధికారులు నోటీసులు జారీ చేశారు.

# ఫసల్‌బీమాపై అవగాహన కల్పించాలి

- **పథకం పొడించిన నేపథ్యంలో రైతుల్లో చర్చ చేయాలి**




**న్యూఢిల్లీ,జనవరి4(వెలుతురు):**
2026 వరకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పొడిగింపునకు కేంద్రం ఆమోదించింది. వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని కొనసాగించడానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన నేపథ్యంలో ఈ విషయంలో రైతులకు అవగాహన కల్పించాలి. అలసు ఎంతమంది రైతులు ఇందులో చేరారో, దాని ప్రయోజనం సమకూరుతుందా లేదా అన్నది కూడా ఆలోచన చేయాలి. దేశంలో పంటల బీమా అన్నది ఓ వృధా ప్రయాసగా మారింది. అలా కాకుండా పక్కగా అమలు జరగాలి. రైతులకు పంటల బీమాపై అవగాహన ఉండాలి. మొత్తం 69,515.71 కోట్ల బడ్జెట్‌తో 2025-26 వరకు పొడిగిస్తున్నట్లు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. కొత్త సంవత్సరం మన దేశ ప్రజల జీవితాల్లో ఆనందం, శ్రేయస్సును తీసుకురావడంతోపాటు అభివృద్ధి చెందిన భారతదేశంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సంకల్పాన్ని మనం నెరవేర్చగలుగుతామని కేంద్ర మంత్రి తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనతో పాటు బియ్యం ఎగుమతి విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు. అభివృద్ధి చెందిన భారతదేశం సాధించడానికి 2024 సంవత్సరం ప్రాతిపదికగా మారిందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచి వారిని స్వావలంబన చేసే దిశగా విశేష కృషి జరిగిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో 2024వ సంవత్సరం అభివృద్ధి చెందిన భారతదేశ లక్ష్య సాధనకు పునాదిగా మారిందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి చౌహాన్ అన్నారు. గత పదేళ్లలో వ్యవసాయ రంగంలో అపూర్వమైన విజయాలు సాధించామన్నారు. వ్యవసాయం, రైతులకు సంబంధించిన అనేక ముఖ్యమైన బహుమతులను ప్రధాని ప్రతి మంత్రివర్గానికి అందించారన్నారు. రైతులకు సేవ చేయడమే మోదీ ప్రభుత్వానికి దేవుడి పూజతో సమానమన్నారు. 'పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన' విడుదలతో ప్రధానమంత్రి తన మూడవ దఫాను ప్రారంభించి 9.26 కోట్ల మంది రైతులకు నేరుగా రూ.20 వేల కోట్లు పంపారని తెలిపారు. అంతేకాకుండా, 109 వాతావరణ అనుకూల రకాల పంటలను రైతులకు అంకితం చేశారు. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024-25 కోసం 14 ఖరీఫ్ పంటలపై కనీస మద్దతు ధరను పెంచడానికి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని కేంద్ర మంత్రి తెలిపారు. బియ్యంపై కనీస ఎగుమతి ధరను తొలగించామని, బాస్మతియేతర వైట్ రైస్ వ్యాపారంపై భారత్-ఇండోనేషియా మధ్య ఎంఓయూ కుదిరింది. భారతదేశం ఒక మిలియన్ మెట్రిక్ టన్నుల బాస్మతియేతర తెల్ల బియ్యాన్ని ఎగుమతి చేయనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. రూ. 69,515.71 కోట్ల వ్యయంతో 2025-26 వరకు ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని కొనసాగించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2024లో 4 కోట్ల మందికి పైగా రైతులు లబ్ది పొందారు, ఈ పథకాన్ని 2026 వరకు పొడిగించినట్లు శివరాజ్ సింగ్ వెల్లడించారు. ఈ నిర్ణయం 2025-26 నాటికి దేశవ్యాప్తంగా రైతులకు ప్రకృతి వైపరీత్యాల నుండి పంటలను నష్టపరిచేందుకు సహాయపడుతుంది. ఇంకా, పథకం అమలులో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా ఉపయోగించడం వల్ల పారదర్శకతగా పరిష్కారం దొరుకుతుందన్నారు. అలాగే, రూ. 824.77 కోట్ల కార్పస్‌తో ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ఫండ్ (ఈఎం÷ు) ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు మంత్రి తెలిపారు. ఈ ఫండ్ వంటి సాంకేతిక కార్యక్రమాలకు అలాగే పథకం కింద పరిశోధన, వ్యవసాయాభివృద్ధి అధ్యయనాలకు ఆర్థిక సహాయం చేయడానికి ఉపయోగించడం జరుగుతుందన్నారు. సాంకేతికత ఆధారిత దిగుబడి అంచనాలకు కనీసం 30 శాతం వెయిటేజీతో దిగుబడి అంచనా కోసం రిమోట్ సెన్సింగ్ టెక్నాలజీని ఉపయోగిస్తుంది. ప్రస్తుతం తొమ్మిది ప్రధాన రాష్ట్రాలు దీనిని అమలు చేస్తున్నాయి. వాటిలో ఆంధ్రప్రదేశ్, అస్సాం, హర్యానా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు ఉన్నాయి. ఇందులో ఇతర రాష్ట్రాలను కూడా వేగంగా చేర్చుతున్నట్లు కేంద్ర మంత్రి పేర్కొన్నారు. జఇ÷ూ-÷ుఇఅఊ విస్తృత అమలుతో, పంట కోత ప్రయోగాలు, సంబంధిత సమస్యలు క్రమంగా ముగుస్తాయని ఆయన అశాభావం వ్యక్తం చేశారు. ఇక ఈశాన్య రాష్ట్రాల రైతులందరినీ ప్రాధాన్యతా ప్రాతిపదికన సంతృప్తిపరిచేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని, మరింత ముందుకు సాగుతామని కేంద్ర మంత్రి తెలిపారు. అయితే, ఈ పథకం స్వచ్ఛందంగా, ఈశాన్య రాష్ట్రాలలో స్థూల పంటల విస్తీర్ణం తక్కువగా ఉన్నందున, అవసరమయ్యే నిధులు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు.

# ట్రంప్ రాకకకు ముందే అనేక డిమాండ్లు

- **ఓపిటిపై అప్పుడే మొదలైన ఆందోళనలు**

**వాషింగ్టన్,జనవరి4(వెలుతురు):**
ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు స్వకరించడానికి ముందే అనేక అంవాలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి. ఇందులో వీసాలు మొదలు, ఓపిటి వరకు చర్చకు తెరతీసాయి. ఇదే సమయంలో అంతర్జాతీయ విద్యార్థులు పని అనుభవం సంపాదించేందుకు వాడే ది ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ (ఓపీటీ) ప్రోగ్రామ్‌కు ముగింపు పలకాలన్న ఒత్తిడి పెరుగుతోంది. అమెరికన్లకు లభించాల్సిన జాబ్స్‌ను ఈ ప్రోగ్రాం కింద వచ్చిన విదేశీ విద్యార్థులు ఎగరేసుకుపోతున్నారనే ఆందోళనలు తీవ్రమయ్యాయి. సంప్రదాయ మార్గాలను బైపాస్ చేసి.. దీర్ఘకాలిక వలసలకు కూడా దీనిని విద్యార్థులు వాడుకొంటున్నారనే విమర్శలొస్తున్నాయి. వాస్తవానికి ఓపీటీ కార్యక్రమాన్ని తాత్కాలికంగా స్కిల్ డెవలప్‌మెంట్ కోసం వినియోగిస్తారు. దీనికింద ఎఫ్-1 వీసా ఉన్న విద్యార్థులు స్టెమ్ డిగ్రీ పూర్తి చేస్తే అమెరికాలో మూడేళ్లపాటు పనిచేసే అవకాశం లభిస్తుంది. ఈ కార్యక్రమానికి ఆ దేశ కాంగ్రెస్ అనుమతి లేదని విమర్శకులు తరచూ ప్రస్తావిస్తుంటారు. అంతేకాదు..



ఈ విద్యార్థులు అమెరికన్ స్టూడెంట్లతో కలిసి ఉద్యోగాల కోసం పోటీపడుతున్నారని ఆరోపిస్తున్నారు. అమెరికా జాబ్ మార్కెట్‌కు దీన్ని దొడ్డిదారిగా అభివర్ణిస్తుంటారు. అమెరికా టెక్ వర్కర్స్ గ్రూప్ ఈ ప్రోగ్రామ్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. 'ఓపీటీకి అతిథి ఉద్యోగుల స్కీమ్. దీనికి విదేశీ విద్యార్థుల ఇంటర్న్‌షిప్ అనే ముసుగు వేశారు. విశ్వవిద్యాలయాలు చదువుకు బదులు వర్క్‌పర్మిట్లను విక్రయిస్తున్నాయి. ట్రంప్ అమెరికాను రక్షించేందుకు, ఇక్కడి విద్యార్థులకు ఎదురయ్యే అన్యాయమైన పోటీని తొలగించేందుకు.. ఈ ఓపీటీ ప్రోగ్రామ్‌ను ముగించాలని కోరింది. ఇప్పటికే వాషింగ్టన్ అలయన్స్ ఆఫ్ టెక్నాలజీ వర్కర్స్ ఓపీటీపై 2023లో కోర్టును ఆశ్రయించింది. ఇది అమెరికా ఉద్యోగులకు హాని చేస్తోందని ఆరోపించింది. కానీ, కింది కోర్టు మాత్రం ఈ ప్రోగ్రామ్‌ను సమర్థించింది. మరోవైపు కొందరు చట్టసభ సభ్యులు అసలు ఈ కార్యక్రమాన్నే రద్దు చేయించేందుకు సన్నద్ధమవుతున్నారు. భారత విద్యార్థులు వృత్తిపరమైన అవకాశాలు.. హెచ్1బీ వీసాల కోసం ఈ ఓపీటీ ప్రోగ్రామ్‌పైనే ఆధారపడతారు. ఇప్పుడు ట్రంప్ వచ్చాక దీనిపై సమీక్షిస్తే నష్టపోయేది భారతీయ విద్యార్థులే.

# త్వరలోనే వందేభారత్ స్లీపర్ రైళ్లు

- **180 కిమీ వేగంతో దూసుకు పోయేలా పరీక్షలు**
- **అన్ని పరీక్షల్లోనూ నెగ్గినట్లు గుర్తింపు**
- **కేంద్రమంత్‌రి అశ్వినీ వైష్ణవ్ వీడియో వైరల్**



**న్యూఢిల్లీ,జనవరి4( వెలుతురు ):**
త్వరలోనే వందేభారత్ స్లీపర్ రైళ్లు కూడా మనలను పలకరించబోతున్నాయి. ఇప్పటికే వందేభారత్ రైళ్లు సంచలనంగా మారడంతో పాటు, ప్రయాణికులు కూడా బాగా ఆదరిస్తున్నారు. రైల్వేల చరిత్రలో ఇవి విప్లవాత్మకంగా మారయి. ఈ క్రమంలో దేశంలో మొట్టమొదటిసారిగా వందే భారత్ స్లీపర్ రైళ్లను పట్టాలు ఎక్కించేందుకు రైల్వే శాఖ ముమ్మర కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగానే రైలు వేగాన్ని క్రమక్రమంగా పెంచేందుకు పలు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షల్లో రైలు గరిష్ఠంగా గంటకు 180 కిలోమీటర్ల వేగాన్ని అందుకున్నట్లు తెలిసింది. ఈమేరకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఓ వీడియోను షేర్ చేశారు. అందులో వందే భారత్ స్లీపర్ రైలు 180కిలోమీ టర్ల వేగంతో రయ్‌రయ్‌మంటూ దూసుకెళ్లింది. అంత వేగంలోనూ రైల్లో సీటు వద్ద ఉన్న ట్రేపై పెట్టిన గ్లాసులో చుక్క నీరు కూడా కింద పడకపోవడం విశేషం. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సూచనల మేరకు రాజస్థాన్‌లోని కోటా రైల్వే డివిజన్‌లో ఈ పరీక్షలు నిర్వహించారు. తొలుత జనవరి 1న రైలును 130 కి.మీ వేగంతో నడిపారు. ఆ తర్వాత వేగాన్ని 140, 150, 160కి పెంచారు. తాజాగా గురువారం ఈ వేగాన్ని గంటకు 180 కిలోమీటర్లకు పెంచారు. రాజస్థాన్‌లోని కోటా నుంచి లబాన్ స్టేషన్ల మధ్య 180 కిమీ వేగంతో దూసుకెళ్లింది. ఆ సమయంలో సాధారణ ప్రయాణికులను సమం చేసేంత బరువును రైల్లో ఉంచారు. విభిన్నమైన ట్రాక్ పరిస్థితుల్లో దీన్ని పరీక్షించారు. వచ్చే నెలలోనూ ఈ ట్రయల్స్ కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు. మరికొన్ని నెలల్లో వందే భారత్ స్లీపర్ రైళ్లను పట్టాలెక్కించే అవకాశాలున్నాయి. ఈ స్లీపర్ రైల్లో మొత్తం 16 బోగీలు ఉంటాయని అందులో 10 థర్డ్ ఏసీకి, 4 సెకండ్ ఏసీకి, ఒక బోగీ ఫస్ట్ ఏసీకి కేటాయించారని అధికార వర్గాలు పేర్కొన్నాయి. వందే భారత్ స్లీపర్ రైలులో సీటింగ్‌తో పాటు లగేజీ కోసం రెండు బోగీలు అందుబాటు లో ఉంటాయి. కొత్తగా సిద్ధం చేసిన వందేభారత్ స్లీపర్ కోచ్ రైలు పరీక్షల నిమిత్తం ఇటీవల కోటకు వచ్చింది. అక్కడ దానిపై బరువు ఉంచి, వేర్వేరు వేగంతో ఖాళీగా రన్ చేయడం ద్వారా పరీక్షించారు. అందులో బ్రేకింగ్ సిస్టమ్, ఎయిర్ సస్పెన్షన్, కప్లర్ ఫోర్స్‌లను పరీక్షించారు. ఈ రైలును గంటకు 180 కి.మీ వేగంతో నడిపారు. ఈ పరీక్ష డిసెంబర్ 31 నుంచి కోట రైల్వే డివిజన్‌లోని ఢిల్లీ-ముంబై రైల్వే ట్రాక్‌పై ప్రారంభమైంది. ఇందులో వందే భారత్ ట్రయల్ మొదట నాగ్దా మధ్య.. తర్వాత సవాయి మాధోపూర్, కోట మధ్య నిర్వహించబడుతోంది. ఈ పరీక్షల అనంతరం పూర్తి నివేదికను రైల్వే మంత్రిత్వ శాఖ, రైల్వే బోర్డుకు పంపనుంది. కోటా నాగ్దా రైల్వే సెక్షన్‌లోని రోహల్ ఖుర్ద్, చౌమహ్లా మధ్య మొదట్లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రయాణికులతో సమానమైన బరువుతో నడిచింది. ఇందులో మొదట్లో 130, తర్వాత 140, తర్వాత 150 స్పీడ్‌తో ట్రయల్‌ను తీసుకున్నారు. దీని తర్వాత రైలును జనవరి 1న 160 వేగంతో, రోహల్ ఖుర్ద్ విక్రమ్‌ఘర్‌లో 177 వేగంతో అదే ట్రాక్‌పై పరీక్షించారు. అలాగే రోహల్ ఖుర్ద్, కోటా మధ్య 40 కిలోమీటర్ల దూరంలో 180 కి.మీ వేగంతో రైలు ట్రయల్ చేశారు. ఇందులో భాగంగా వందేభారత్ స్లీపర్ టెస్టింగ్ మూడో రోజు గురువారం కూడా జరిగింది. దీని కింద కోటా నుంచి లాబన్ మధ్య 30 కిలోమీటర్ల దూరంలో ప్రయాణికుల సమాన బరువును ఉంచుతూ వందే భారత్ 180 కి.మీ వేగంతో నడపబడింది. ఇవి సక్సెస్ అయితే ఇక ప్రయాణగమ్యం తగ్గి ప్రయాణం సుఖవంతంకానుంది.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com